ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 05, జులై 2026 | 16 పేజీలు



# పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు కార్యాచరణ చేపట్టాలి

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త :** పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వానాకాల పరిస్థితులు, తాగునీటి సరఫరా, వ్యవసాయ అవసరాలు, ఎరువులువిత్తనాల లభ్యత, ప్రజారోగ్యం, వరదల సన్నద్ధత, విద్యా శాఖ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

వివరాలు 2 లో..




సీఎస్ సంజయ్ జాజు

ఖమ్మం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో 2026 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఏపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి

**వ్యవసాయం నుంచి ఆరోగ్యం వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య లేదు.. వరదలకు పూర్తి సన్నద్ధం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**వానాకాలం పరిస్థితులు, ప్రజారోగ్యం, వరదల పై జిల్లా యంత్రాంగం అప్రమత్తం ఉండాలి**

**సీజన్ లు వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

2వ పేజీలో...



**కొత్తగూడెం, జూలై 4 ప్రభాతవార్త:** జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, వనమహోత్సవం, సీజనల్ వ్యాధుల నివారణ, పారిశుధ్య నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తుల పంపిణీతో పాటు ఇతర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై శనివారం సంబంధిత శాఖల అధికారులతో ఐడిఓసి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంపై కలెక్టర్, జిల్లాలో శాఖలవారీగా నాటిన మొక్కల సంఖ్య, సాధించిన లక్ష్యాలు, పెండింగ్ లక్ష్యాలు, మొక్కల సంరక్షణకు చేపడుతున్న చర్యలపై

## భద్రాద్రి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో కీలక అడుగులు



**కొత్తగూడెం, ప్రభాతవార్త :** దశాబ్దాలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు ఎదురుచూస్తున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కల సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఇప్పటికే ప్రతిపాదించిన స్థలాలు సాంకేతిక, ఆర్థిక కారణాలతో అనుకూలం కాదని తేలడంతో, జిల్లా యంత్రాంగం ద్వారా ప్రత్యామ్నాయ స్థలాలపై చేపట్టిన సమగ్ర సాధ్యాసాధ్యాల అధ్యయన నివేదికను వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేతజౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుకు అందజేశారు. ఈ మేరకు జులై 4నమంత్రి తుమ్మల లేఖ రాశారు.గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై గతంలో తాను పంపిన లేఖలను ప్రస్తావిస్తూ, తాజా పరిణామాలను ఇందులో వివరించారు.

ఫైల్ ఫోటో..

**సీతంపేట, సుజాతనగర్‌లే అనుకూల ప్రాంతాలుగా గుర్తింపు!!**

**కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడుకు నివేదిక పంపిన మంత్రి తుమ్మల!!**

**667 ఎకరాల్లో నిర్మాణానికి అవకాశం... !!**

**ఆరు ప్రాంతాల్లో సాధ్యాసాధ్యాల అధ్యయనం**

2వ పేజీలో...

## కన్న కొడుకును కడతేర్చిన కసాయి తండ్రి

2వ పేజీలో...



**కల్లూరు, జులై 04, ప్రభాతవార్త** కసాయి తండ్రి తన కన్న కొడుకును కడతేర్చిన సంఘటన కల్లూరు మునిసిపాలిటీ లో చోటు చేసుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం.... పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ కొత్తపల్లి సీతారాములు శుక్రవారం రాత్రి ఎనిమిదిన్నర గంటల

2వ పేజీలో...




# బీసీ ఐక్యవేదిక ముఖ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

**- బీసీ నాయకుల పిలుపు**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

శనివారం పట్టణంలోని వీరబ్రహ్మం స్వామి గుడి ఫంక్షన్ హాల్‌లో బీసీ ఐక్యవేదిక నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. రాబోయే బీసీ ఐక్యవేదిక ముఖ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష ్యంతో నాయకులు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జూలై 6, 2026 (సోమవారం), మధ్యాహ్నం 3:గంటలకు. వీరబ్రహ్మం స్వామి గుడి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు పూర్ణచందర్ రావు మాజీ ఐపీఎస్ అధికారి, మాజీ డీజీపీ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సంగని సూర్యారావు, బీసీ టైమ్స్ అధినేత భద్రాచలానికి విచ్చేస్తున్న ఈ ఇద్దరు ముఖ్య నాయకుల కార్యక్రమానికి, బీసీ ఐక్యవేదిక నాయకులు, ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు బొలిశెట్టి రంగారావు



(బీసీ ఐక్యవేదిక నాయకులు)బండారు నాగేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి)అనుగోజు నరసింహాచారి (ఉపాధ్యక్షులు)మేకల మల్లుబాబు యాదవ్ (సహాయ కార్యదర్శి)నిర్మలానందం (ముదిరాజ్ సంఘం అధ్యక్షులు)పసుపులేటి బాబు ముదిరాజ్మల్లాడి శ్రీధర్వెంకటరమవేముల సీతారామ్ఇజ్జాడ రాంప్రసాద్బ్రహ్మచారి తదితరులు. పాల్గొన్నారు.

# గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఏపివో డేవిడ్ రాజ్




**భద్రాచలం, ప్రభాతవార్త :** ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య ఉద్యోగులందరు హెడ్ క్వార్టర్ లో ఉంటూ గిరిజన ప్రజలకు అన్ని విధాలుగా అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయము చేసుకొంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రభుత్వ సబ్ యూనిట్ ఆఫీసర్స్ మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ మరియు ల్యాబ్ టెక్నీషియన్ లతో వర్షాకాలంలో చేపట్టవలసిన సీజనాల వ్యాధులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున గిరిజన గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున డాక్టర్స్, సిబ్బంది నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిదంగా జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి( గిరిజన ) డాక్టర్ సైదులు మాట్లాడుతూ ఈ వర్షకాలంలో వచ్చే వ్యాధులైన మలేరియా, డెంగీ, సాధారణ జ్వరాల నియంత్రణకు వెంటనే నిర్ధారణ చేసి చికిత్స అందించాలని, మలేరియా, డెంగి వచ్చిన గ్రామాలలో వ్యాధి వ్యాపించకుండా వెంటనే చర్యలు తీసుకొని పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, మలేరియా డెంగి మరణాలు జరగకుండా ్ల డాక్టర్స్, సిబ్బంది పనిచెయ్యాలని, ్ల పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లా తోను తప్పకుండ సమావేశం ఏర్పాటు చేసుకొని సమన్వయము చేసుకొంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు .ఈ వర్ష కాల సీజనల్ వ్యాధుల నియంత్రణకు కావలసిన మందులు, కెమికల్స్ సబ్ యూనిట్ ఆఫీసర్ లకు ప్రోగ్రాము ఆఫీసర్ మలేరియా డాక్టర్ శ్రీధర్ అందరికి పంపిణి చెయ్యడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గొంది వెకటేశ్వర్లు ( జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ ), పాయం శ్రీనివాసరావు( డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ), కృష్ణ,గోపి ( ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్ ), ఎబినైజర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**- మరో యువకుడికి తీవ్ర గాయాలు**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామ శివారులో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన సంఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కొత్తూరు నారాయణపురం గ్రామానికి చెందిన మర్మం చందు అతని స్నేహితుడు అశ్వాపురం కు చెందిన ఏనిక కార్తీక్ ఇద్దరు ద్విచక్ర వాహనంపై భద్రాచలం నుండి చర్ల వైపు వెళ్తుండగా మార్గమధ్యలో దుమ్ముగూడెం మండలం తూరుబాకు గ్రామ శివారులో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న మర్మం చెందు (19) అక్కడికక్కడే మృతి చెందగా ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న ఏనిక కార్తీక్ అనే యువకునకు తీవ్ర గాయాలయ్యాయి జరిగిన రోడ్డు ప్రమాద విషయమై స్థానికులు 108 కు దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించారు క్షతగాత్రున్ని 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి**

**- విద్య వైద్య వ్యవసాయ రంగాల్లో దుసుకుపోతున్నాం**

**- మహిళలకు పెద్దపీట**

**- నియోజక వర్గాన్ని అన్నీరంగాల్లో ముందుకు తీసుకెత్తా**

**- ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు**



చర్ల, జులై 4, ( ప్రభాతవార్త ):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాదిస్తుందని ఎంఎల్ఏ రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంబించి నేటికి ఇరవై సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాడు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యా వైద్యం వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి జరుగుతుంది అన్నారు. రైతు బీమా రైతు బరోసా రుణమాఫీ ఇస్తున్నామని సబ్సీడిపై విత్తనాలు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసామన్నారు. వైద్య పరంగా ఏజన్సీ ప్రాంతానికి పెద్దపీట వేస్తూ చర్ల మండల కేంద్రంలో సుమారు 11కోట్లతో 30 పడకల హాస్పిటల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని గుర్తుచేసారు. డయాలసిస్ సెంట్ ఏర్పాటు చెయ్యడమే కాకుండా డాక్టర్స్ నియమించి నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో నియోజక వర్గానికి ఇందిరమ్మ ఇళ్లు 4500 మంజూరు చేసామని అన్నారు. రెండో విడవ 500 మంజూరు అయ్యాయని మరిన్ని ఇళ్లు మంజూరు చెయ్యాలని మంత్రి సీతక్కతో కలిసి గిరిజన ఎంఎల్ ఏ అందరూ ముఖ్యమంత్రిని విన్నవించామని అన్నారు. నిరుపేద లబ్ధిదారులకు పార్టీలకు అతీతంగా ఇళ్లు మంజూరు చెయ్యాలని చూచించారని తెలిపారు. 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో రేవంత్ రెడ్డి ఎన్నో ఒడిదొడులను చూసారని నేడు తెలంగాణా రెండవ ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేయడం మన అదృష్టం అన్నారు. మహిళల అభివృద్ధి కి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. చర్ల మండల రహదారుల అభివృద్ధి కోసం 25 కోట్లు మంజూరై టెండర్లు సైతం పూర్తిచేసు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఆదివారం నేత్రపర్వంగా సాగింది. అర్చక స్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్ర మాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులలో శ్రీస్వామి వారిని ఆవాహనం చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# దుమ్ముగూడెం సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల కేంద్రంలో ఉన్న పి ఏ సి ఎస్ (సొసైటీ) ఆధ్వర్యం లో కోపరేటివ్ సెలబ్రేషన్ కార్యక్రమాలు



జూన్ 29 నుండి జూలై 6వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు అందులో భాగంగా శనివారం దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈజీ రైటింగ్ క్విజ్ పోటీలు నిర్వహించినారు పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యలమంచి శ్రీను బాబు సొసైటీ సి ఈ ఓ తాళ్లపూడి హిమబిందు సొసైటీ సిబ్బంది గంగరాజు సురేష్ వంశీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాస్త్రి మైకేల్ ప్రసన్న సరస్వతి చైతన్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 4 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డీఆర్వో ఎస్. పద్మావతి అధ్యక్షత వహించి, దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో దొడ్డి కొమరయ్య త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన జీవితం భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కురుమ కుల సంఘ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## రూ.1.58 కోట్లతో 17 అభివృద్ధి పనులకు శ్రీకారం

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**- ప్రజల మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కూనంనేని**



పాల్వంచ (రూరల్), జూలై 4, ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, కొత్తగూడెం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలో వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా మంజూరైన రూ.1.58 కోట్ల నిధులతో చేపట్టనున్న 17 అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపనలు, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీసీ రోడ్లు, డ్రైన్లు, బీటీ రోడ్ల పునరుద్ధరణ పనులు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి, పూర్తయిన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రహదారులు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ సేవా కేంద్రాలకు సొంత భవనాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టడంతో పాటు ప్రజలు కూడా నిర్మాణాల నాణ్యతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండా వెంకన్న, సీపీఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ రామవరం జీపీఎస్ పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ వాసంతి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 4 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) డి. వాసంతి శనివారం కొత్తగూడెంలోని నేతాజీ రామవరం జీపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై పలు ప్రశ్నలు అడిగి, వారి ద్వారా సమాధానాలు రాబట్టారు. బోధనపై విద్యార్థుల అవగాహనను తెలుసుకొని ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. భోజనం నాణ్యత, మెనూ అమలు, పరిశుభ్రత అంశాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ వాసంతి కోరారు.

## నేలరాలిన ప్రజల గొంతుక అరుణోదయ నాగన్నకు విప్లవ జోహార్లు

పాల్వంచ టౌన్, జూలై 4, ప్రభాతవార్త: అనారోగ్యంతో మరణించిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు అరుణోదయ నాగన్న భౌతికకాయానికి శనివారం ఖమ్మంలోని లెనిన్ నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద టీయూసీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోనెల రమేష్ మాట్లాడుతూ, అరుణోదయ నాగన్న మృతి విప్లవోద్యమానికి, కార్మిక వర్గ పోరాటాలకు తీరని లోటని అన్నారు. టీయూసీఐ పాల్వంచ ఏరియా కమిటీ తరఫున నాగన్నకు నివాళులర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గత ఐదు దశాబ్దాలుగా అరుణోదయ కళాకారుడిగా విప్లవ గీతాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించడంలో నాగన్న విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా గోదావరి లోయ పోరాటాలకు తన గానంతో గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వామపక్ష ఉద్యమాలకు తన విప్లవ గీతాల ద్వారా ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. నాగన్న అకాల మరణం విప్లవ అభిమానులు, ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలు, విద్యార్థి, మహిళ, కార్మిక, కర్షక వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో సమసమాజ స్థాపన కోసం అంకితభావంతో పనిచేయడమే నాగన్నకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ పాల్వంచ నాయకులు రాయబారావు వెంకటేశ్వర్లు, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్ తదితరులు పాల్గొని అరుణోదయ నాగన్నకు నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## జిల్లా కోర్టులో మెడికల్ డిస్పెన్సరీ ప్రారంభం

**- హైకోర్టు జస్టిస్ జె.శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

కొత్తగూడెం లీగల్, జూలై 4 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాటు చేసిన మెడికల్ డిస్పెన్సరీని హైకోర్టు జస్టిస్, జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జె. శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ డిస్పెన్సరీ ద్వారా కోర్టు ప్రాంగణంలోనే ప్రాథమిక వైద్య సేవలు అందనున్నాయి.



కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ. ప్రేమలతతో పాటు ఇతర న్యాయమూర్తులు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఎం. రాజేందర్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుక్కారామ్ రాథోడ్ ఆధ్వర్యంలో వైద్య బృందం కోర్టు సిబ్బంది, న్యాయవాదులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది.



## జూలై 7న ఐక్యంగా సీత్లా పండుగ జరుపుకుందాం: బానోత్ వీరు నాయక్

కొత్తగూడెం టౌన్, జూలై 4 ప్రభాతవార్త:



బంజారా సమాజం సంప్రదాయాలను పరిరక్షిస్తూ జూలై 7, మంగళవారం జిల్లావ్యాప్తంగా సీత్లా పండుగను అందరూ ఒకేరోజు ఐక్యంగా, ఘనంగా నిర్వహించుకోవాలని బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ బానోత్ వీరు నాయక్ పిలుపునిచ్చారు. మన ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకుంటూ సమాజ ఐక్యతను చాటిచెప్పేలా ప్రతి బంజారా కుటుంబం సీత్లా పండుగలో పాల్గొనాలని ఆయన కోరారు. ఒకేరోజు పండుగ నిర్వహించడం ద్వారా జాతి ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని మరింత బలోపేతం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. అన్ని తండాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీత్లా పండుగను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 46వ డివిజన్ లో పర్యటించి, అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షణ

**- కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**

**పాల్వంచ టౌన్, జూలై 4 ప్రభాతవార్త:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత పాల్వంచ 46 డివిజన్ లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి శనివారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల ను పర్యవేక్షించారు. పాత పాల్వంచ నుండి అయ్యప్ప నగర్ కు వెళ్లే దారి కిరువైపులా ఉన్న చెట్లను జె.సి.బి సహాయంతో తొలగించారు. స్థానికంగా ఉన్న బి.ఇ.డి కళాశాల వద్ద వర్షాలకు పడిపోయిన చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమాలను విమలాదేవి దగ్గర వుండి చేయించారు.



## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

**- బీసీ హెచ్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు**



**బోనకల్, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు కొనియాడారు. మండల కేంద్రంలోని తూము ప్రకాశరావు భవన్ లో కొమురయ్య 80వ వర్ధంతిని శనివారం జరిపారు. ముందుగా కొమురయ్య చిత్రపటానికి ఏఐటీయూసీ రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు సింగు నరసింహారావు, తోట రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహోనీయుడని కొనియాడారు. ఆయన త్యాగం, ధైర్యసాహసాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దొరల దురహంకారంపై తిరగబడి ప్రాణాలు అర్పించిన కొమరయ్య జీవితం నేటికి స్పూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సమితి సభ్యురాలు తాటి నిర్మల, మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, బలుగూరి అచ్చయ్య, బిసి హెచ్ఎస్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల కన్వీనర్ బెజవాడ నరేష్, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, కృష్ణారావు, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.




## సర్‌పై గ్రామాల్లో కొనసాగుతున్న నిర్లిప్తత

**- దరఖాస్తులు పూర్తిచేసే బాధ్యత మాది కాదంటున్న కొందరు**

**- బిఎల్వోలు మ్యాపింగ్లలో కనిపించని అనేకమంది ఓట్లు**

**- ముఖం చాటేస్తున్న రాజకీయ పార్టీల ఏజెంట్లు**



మధిర జూలై 4 ప్రభాతవార్త :

ఓటర్ల నమోదు సవరణ ప్రక్రియ (సర్) గ్రామాలలో పట్టణ కేంద్రాలలో నిర్లిప్తంగా కొనసాగుతుంది. ఈ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కు సంబంధించి బూత్ స్థాయిలలో అనేకమంది ఓటర్ల వివరాలు జత కుదరకపోవడంతో బూతు పూర్తిస్థాయి ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లకు దరఖాస్తులు పంపిణీ చేసే సమయంలో కొంత సందిగ్ధత నెలకొన్న పరిస్థితి తలెత్తింది. కాగా మ్యాపింగ్ చేసిన ఓటర్లకు సంబంధించి దరఖాస్తులను పంపిణీ చేసే ప్రక్రియ పూర్తి చేయగా వాటిని నింపి తిరిగి సేకరించే క్రమం కు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ప్రతి ఇంటికి వెళ్లి దరఖాస్తులను పూర్తి చేసి లేదా చేయించి సేకరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం తెలిసింది. అయితే గ్రామస్థాయిలో బిఎల్ఓ లు కొంతమంది దరఖాస్తు ఫారాలను సంబంధిత ఓటర్లు మాత్రమే పూర్తి చేయాలని తాము చేయాల్సిన బాధ్యత తమకు నిర్దేశించలేదని స్పష్టం చేస్తున్నారని సమాచారం. గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుత సర్ ప్రక్రియపై విద్యావంతుల లోనే అనేకమందికి పలు సందేహాలు కొనసాగుతున్న క్రమంలో గ్రామాలలో 2002 జాబితాలోని వారి ఓటర్ల వివరాలను పూర్తి చేసి నేను నీతో గడువులు అందించాలన్న ఆలోచన అనేక మందిలో లేకపోవడం క్షేత్రస్థాయిలో కనిపిస్తోంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో కొంతమంది విద్యార్థులను యువకులను దరఖాస్తులను పూర్తిచేసే పనికి వాలంటీర్లుగా నియమించడంతో పాటు గ్రామంలో మైక్ ప్రచారం ఏర్పాటు చేయడం ద్వారా అనేకమంది గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని తమ ఓటర్ల దరఖాస్తు ఫారాలను నింపుకుంటూ బిఎల్ఓ లకు అప్పగించడం కనిపించింది. ఈ విషయమై విచారణ చేయగా అక్కడ ఉన్న బిఎల్వోలు తమకు దరఖాస్తులు పూర్తి చేయాల్సిన బాధ్యతను నిర్దేశించలేదని పేర్కొనడం గమనార్హం. ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అందించిన దరఖాస్తులను పూర్తి ఆధారాలతో నింపి సేకరించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని విన్నవించినప్పటికీ అలాంటిదేమీ లేదని తమకు దరఖాస్తు ఫారాలు ఇస్తే తీసుకుంటామని పేర్కొన్నట్లు ప్రజాప్రతినిధులు తెలపడం గమనించాల్సిన అవసరం. అయితే ప్రతి బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్లు దరఖాస్తు ఫారాలను పూర్తిచేసే బాధ్యతలను చేపడతామని చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో 60శాతం కు పైగా ఆచరణలో లేకపోవడంతో సర్ ప్రక్రియ నిర్మాణాత్మకమైన వివరాల నమోదులో కొంత సందిగ్ధత నిర్లిప్తత కొనసాగుతున్నదని చెప్పవచ్చు. అయితే ఈనెల 25 వరకు దరఖాస్తులను స్వీకరించే అవకాశం ఉండడంతో ఇప్పటికైనా నూరు శాతం ఓటర్ల నమోదు మ్యాపింగ్ దరఖాస్తుల సేకరణ ఆన్లైన్ ప్రక్రియ లను నిశితంగా పరిశీలించి నిర్వహించాల్సిన అవసరం బాధ్యత బి ఎల్ వో లు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే అధికారులు కూడా గ్రామాలలో జరుగుతున్న ప్రక్రియపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని నిధులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు అనేకమంది పట్టించుకోవడం లేదన్న వాదన కూడా ప్రజల నుండి వస్తున్న క్రమంలో పార్టీలు కూడా వారు నియమించిన ఏజెంట్లను తప్పనిసరిగా బిఎల్ఓ లతో కలిసి ఈ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- డీఈఓకు టీజీటీటీఎఫ్ వినతి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 4 ప్రభాతవార్త:



టీజీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు భూక్యా శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి రుణావత్ వీరన్నతో కూడిన ప్రతినిధి బృందం జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా పది మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను కొనసాగించాలని, సర్దుబాట్ల పేరుతో ఉపాధ్యాయులను దూర ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై పంపకుండా మండల పరిధిలోనే కొనసాగించాలని కోరారు. అలాగే జిల్లా ప్యానల్ ఇన్‌స్పెక్షన్‌లో జరిగిన లోపాలను సరిచేసి సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, బీఈడ్ ఆన్‌డ్యూటీలో ఉన్న ఉపాధ్యాయుల స్థానాల్లో ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతులపై జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించి అన్ని అంశాలను పరిశీలించి ఉపాధ్యాయులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాంకుడోత్ హథిరాం, జిల్లా గౌరవ అధ్యక్షుడు వాంకుడోత్ రమేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర కిషన్, నునావత్ రామ్‌చందర్‌తో పాటు జిల్లా శాఖ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లుకు కౌన్సిలింగ్

**- బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు**




అన్నపురెడ్డిపల్లి, జులై 04, ప్రభాతవార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యలో సీట్లు భర్తీకి(స్పాట్ అడ్మిషన్లుకు కౌన్సిలింగ్) మార్గదర్శకప్రక్రియను సోమవారం నిర్వహిస్తామని. సోషల్ వెల్ఫేర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గురుకుల కళాశాలల్లో విద్యాభ్యాసంకు పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నపురెడ్డిపల్లి దమ్మపేట పాల్వంచల్లోని గురుకుల కళాశాలల్లో సిఓఈ, సైన్స్ గ్రూపుల్లో అడ్మిషన్లతోపాటు మణుగూరు కళాశాల్లో ఒకేషనల్, ఆర్ట్స్ గ్రూపుల్లో బాలురు అడ్మిషన్లుకు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలురు గురుకుల కళాశాల్లో కౌన్సిలింగ్ ఉంటుందని. బాలికలకు భద్రాచలం. పాల్వంచ. ఇల్లందు. ములకలపల్లిల్లోని కళాశాలల్లో సైన్స్, ఒకేషనల్ గ్రూపుల్లో అడ్మిషన్లకు ములకలపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల్లో కౌన్సెలింగ్ ప్రక్రియ ఉంటుందన్నారు. 2026 విద్యా సంవత్సరంలో రెగ్యులర్గా పాసైన బాల బాలికలు విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికెట్లతో సోమవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కౌన్సిలింగ్ నిర్వహించే కళాశాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి. మార్కుల ప్రతిభ ఆధారంగా సోమవారం సాయంత్రం ఆయా కళాశాలల్లో సీట్లు కేటాయింపు ఉంటుందని తెలియజేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో నిర్వహించే స్పాట్ అడ్మిషన్లు సమాచారంకు క్యాంపు కోఆర్డినేటర్లు టి బాలరాజు 9959226851. జి సునీత 9704550210 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## డీఎఫ్‌వో సిద్ధార్థ విక్రమ్ సింగ్‌ను కలిసిన ఏరియా జీఎం

రుద్రంపూర్, జూలై 4 ప్రభాతవార్త:

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్‌వో) శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్‌ను యల్లందు గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షి ంచిన జీఎం షాలేం రాజు, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి కార్యక్రమాల అమలులో అటవీ శాఖ విశేష సేవలు అందించాలని కోరారు. అలాగే సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న హరితహారం, మొక్కల పెంపకం, గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను వివరించారు. అటవీ శాఖ–సింగరేణి సంస్థల మధ్య పరస్పర సహకారంతో పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి, గనుల పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కృషి చేయాలని ఇరువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు వి.కె.సి.ఎం. ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## పీవీకే5 గనికి జీఎం అండర్‌గ్రౌండ్ మైన్స్ యాదయ్య రాక

రుద్రంపూర్, జూలై 4 ప్రభాతవార్త: పీవీకే5 గనిలో గతంలో లాంగ్‌వాల్ ప్యానెల్ ఇంజనీర్‌గా పనిచేసిన యాదయ్య, ప్రస్తుతం జీఎం (అండర్‌గ్రౌండ్ మైన్స్) హోదాలో అదే గనికి రావడంతో ఐఎన్‌టీయూసీ నాయకులు చిలకల రాజయ్య, సకినాల సమ్మయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యాదయ్యకు శుభాకాంక్షలు తెలియజేసి, గని అభివృద్ధికి ఆయన సేవలు కొనసాగాలని ఆకాంక్షి ంచారు.



# ట్రాఫిక్ క్రమశిక్షణతోనే ప్రమాదాలకు చెక్

## - ఎస్ అండ్ పీసీ సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ ముగింపు



**కొత్తగూడెం, జూలై 4 ప్రభాతవార్త:**
సింగరేణి వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఎస్ పీసీ సెక్యూరిటీ గార్డుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఎస్ పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో జూలై 1 నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించిన 56వ బ్యాచ్ శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఏరియా సెక్యూరిటీ అధికారి, ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యం ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి అత్యంత అవసరమని అన్నారు. ట్రాఫిక్ కంట్రోల్‌పై అవగాహన ఉండడం వల్ల విధి నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని తెలిపారు. శిక్షణలో ట్రాఫిక్ చట్టాలు, రెగ్యులేటరీ, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మ్యాన్ విధులు, క్రౌడ్ కంట్రోల్ తదితర అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించినట్లు చెప్పారు. మెయిన్ గేట్లు, చెక్‌పోస్టుల వద్ద ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించడంలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం ఎస్ పీసీ విభాగం బలోపేతంతో పాటు ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తోందని తెలిపారు. సింగరేణి ఆస్తులు, స్థలాల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండడంతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లోనూ సెక్యూరిటీ సిబ్బంది ముందుండాలని సూచించారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపికైన యం.డి. మహబూబ్ అలీ, పి. లింగమూర్తిలకు బహుమతులు అందజేశారు. అలాగే శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ అనాథాశ్రమంలోని చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ డి. నారాయణరెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ కె.రాజనర్సు ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టర్, జులై 4 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ జె . శ్రీనివాస రావు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి జిల్లా పర్యటన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయవ్యవస్థకు చెందిన న్యాయాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ పరిరక్షణకు చర్యలు చేపడతాం

## – డీఎఫ్ఓ డీఎఫ్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిద్ధార్థ విక్రమ్‌సింగ్



**లక్ష్మీదేవిపల్లి, జూలై 4 ప్రభాతవార్త:** జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్ఓ)గా సిద్ధార్థ విక్రమ్ సింగ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఆయన తన ఛాంబర్‌లో పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అటవీ శాఖాధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక విస్తరణ కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాన్ని కాపాడేందుకు చర్యలు చేపడతామన్నారు. వన్యప్రాణుల సంరక్షణ, అటవీ భూముల పరిరక్షణ, ప్లాంటేషన్, సిబ్బంది పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అటవీ ప్రాంతంలో ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ సంపద సంరక్షణకు అందరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎఫ్‌డీఓ మంజుల, పాల్వంచ వైల్డ్‌లైఫ్ ఎఫ్‌డీఓ భూక్య బాబు, ఎఫ్‌డీఓ కృష్ణప్రసాద్, ఇల్లందు ఎఫ్‌డీఓ కరుణాకర్‌చారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.ఎస్.ఎన్.మూర్తి, రేంజర్ శ్రీనివాసరావు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, ఎఫ్‌బీఓలు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

## - ఆర్ అండ్ ఆర్, ఇరిగేషన్ భూసేకరణ కమిషనర్ కె.శివకుమార్ నాయుడు



**కొత్తగూడెం కలెక్టర్, జులై 4 ప్రభాతవార్త:**
జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను సత్వరమే పరిష్కరించాలని ఆర్ అండ్ ఆర్, ఇరిగేషన్ భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు.



శనివారం హైదరాబాద్ నుండి రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే, భూసేకరణ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ అంకిత్ ఐడీఓసీ కార్యాలయం క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్న భూసేకరణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణకు సంబంధించి సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, రోజుకు 15 ఎకరాల చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించుకుని రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ సర్వేను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయంతో పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు. భూ సర్వే నిర్వహణ కోసం ఏడు ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేశామని, సుమారు 3వేల ఎకరాల భూమి సర్వేను రెండు నెలల్లో పూర్తి చేసే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి బృందం ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాల మేరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు ముందస్తు సమాచారం అందించి వారి సహకారంతో సర్వే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్కు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీంద్రనాథ్, వెంకట్రావు, రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే, భూసేకరణ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయంతో సింగరేణి ఆర్థిక పరిస్థితి బలహీనపడింది

## - సింగరేణి మనుగడకు కేంద్రం జోక్యం చేసుకోవాలి

## - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన బైరెడ్డి

**కొత్తగూడెం టౌన్, జులై 4 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రస్తుతం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించిన అనాలోచిత, అసమర్థ విధానాల కారణంగా సింగరేణి ఆర్థిక పరిస్థితి బలహీనపడిందని భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ని కలిసి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మనుగడ, సంస్థ ఆర్థిక బలోపేతం, కొత్త బొగ్గు గనుల కేటాయింపు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి రావాల్సిన బకాయిల వసూళ్లు తదితర కీలక అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పలు గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో భవిష్యత్తులో కొన్ని గనులు మూతపడే ప్రమాదం నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో,జెన్‌కో తదితర సంస్థల నుండి రావాల్సిన సుమారు రూ. 56,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా,తాడిచెర్ల బొగ్గు బ్లాక్–॥, మణుగూరు పీకే ఓసీ–॥ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టులను సింగరేణికి కేటాయించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ఇల్లందు పూసపల్లి ఓసీ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించేలా సింగరేణి యాజమాన్యానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మణుగూరు ప్రాంతంలోని ప్రస్తుతం కొనసాగుతున్న గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో,పీకే ఓసీ–॥ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కడం అత్యంత అవసరమని తెలిపారు.

# అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో జిఎం(పర్సనల్) సమీక్షా...



**కొత్తగూడెం, జూలై 4 ప్రభాతవార్త:**
సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో పెండింగ్ లో ఉన్న పెన్షన్ క్లెయిమ్స్, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, గ్రాట్యుటీ, క్వార్టర్స్, కారుణ్య నియామకాల కి సంబంధించిన విషయాల గురించి సమీక్షించి టెర్మినల్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ చెల్లింపుల ప్రక్రియలనువేగవంతం చేయాలని ఆదేశించారు. పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్ పెన్షన్ క్లెయిమ్స్ సెటిల్మెంట్ విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరిఖని రీజియన్ పరిధిలో ఇటీవల పెండింగ్ లో ఉన్న పెన్షన్ క్లెయిమ్ లను రీజనల్ కమీషనర్ లకు వెంటనే మరలా పంపి వారితో మాట్లాడి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణమరియు, డివై.పిఎం లు సునీల్ కుమార్, కే.శివ కుమార్, సీనియర్ పిఓ మండల శ్రీనివాస్, అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# నిజాయితీతో ప్రజాసేవ చేసిన మహోన్నత నాయకుడు రోశయ్య

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- సుదీర్ఘ రాజకీయ అనుభవంతో విశిష్ట సేవలందించిన మహానేత రోశయ్య
- రోశయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలి
- మాజీ గవర్నర్ కొణిజేటి రోషయ్య జయంతి సందర్భంగా నివాళులు

అర్పించిన కలెక్టర్



**ఖమ్మం, జూలై 4 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన కర్షక నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యత, విషయ పరిజ్ఞానం, నిబద్ధతతో కూడిన ప్రజానాయకుడు కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా సేవలందించి, బడ్జెట్ రూపకల్పనలో అసాధారణ నైపుణ్యంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలు, ప్రజాసేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..కొణిజేటి రోశయ్య గుంటూరు లో జన్మించారని, గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్ లో డిగ్రీ పూర్తి చేసిన ఆయన, ఆంధ్ర ఉద్యమంతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ప్రజా సేవలో అడుగుపెట్టారని పేర్కొన్నారు. 1968 నుంచి 1980 వరకు శాసనమండలి సభ్యుడిగా ప్రజలకు సేవలందించిన రోశయ్య, మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో తొలిసారిగా రోడ్లు-భవనాలు, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అనంతరం పలు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో ఆర్థిక శాఖతో పాటు అనేక కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి, తన పరిపాలనా దక్షతను చాటుకున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నడిపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఆయనకు ఉన్న అపార అనుభవం, నైపుణ్యం ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందన్నారు. 2009 సెప్టెంబర్ 3 నుంచి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన రోశయ్య, అనంతరం 2011 ఆగస్టు 31న తమిళనాడు గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసి, 2016 ఆగస్టు 30 వరకు ఆ పదవిలో విశిష్ట సేవలందించారని కలెక్టర్ తెలిపారు. రోశయ్య నిరాడంబర జీవన విధానం, పరిపాలనా అనుభవం, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్న కలెక్టర్, ఆయన చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## న్యూ ఇరా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకాలు

**ఖమ్మం విద్యా విభాగం జూలై 4, ప్రభాతవార్త:**






న్యూ ఇరా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పడం, కళాశాల సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేయడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఐ.వి రమణారావు మాట్లాడుతూ.. కళాశాల జీవితమే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని, విద్యతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, వ్యక్తిత్వ వికాసం, సామాజిక భాధ్యతలను ఈ సమయంలోనే అలవరుచు కోవాలని సూచించారు. కళాశాల విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలను అందిస్తోందని వివరించారు. డైరక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ ఉన్నత విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాదని సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి కళాశాల జీవితం గొప్ప అవకాశమని అన్నారు. ప్రతి అవకాశాముని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్ ప్రత్యేక నమోదు శిబిరం విజయవంతం

- 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు

**ఖమ్మం అర్బన్, జులై 4(ప్రభాతవార్త):**



ఖమ్మం నగర 6వ డివిజన్‌లో ఎస్ఐఆర్ (సర్ ) ప్రత్యేక నమోదు కార్యక్రమంలో భాగంగా కొల్లిపాక ఫంక్షన్ హాల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని డివిజన్ మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు తెలిపారు. బి ల్ ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అర్హులైన ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారమ్‌లు నింపడంలో సహాయం అందించారని అన్నారు. శిబిరానికి వచ్చిన ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పిస్తూ ఎస్ఐఆర్ ఫారమ్‌లను సక్రమంగా నింపించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 ఎస్ఐఆర్ ఫారమ్‌లు విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రీ నాగండ్ల కోటేశ్వరరావు పార్టీ నాయకులు, తీలితిలకు పలు సూచనలు చేశారు ప్రతి అర్హులైన ఓటరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ఫారమ్‌లను పూర్తి చేయించాలని, ఇంకా ఫారమ్‌లు నింపని వారిని గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.

## జిల్లాలో రైతు భరోసా వానాకాలం 2026 లబ్ధిదారుల వివరాలు వెల్లువ

**ప్రభాతవార్త వ్యవసాయం జూలై 4:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతు భరోసా వానాకాలం 2026 కు గాను ఆరు ఎకరాల గల వారికి రైతుల ఖాతాల్లో రైతు భరోసా కింద వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం జమ చేయడం జరిగిందని ఆ వివరాలను వెల్లడించిన జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య. 1). ఖమ్మం నియోజకవర్గంలో 17,729 మంది రైతులకు గాను, 19.06 కోట్లు అందజేత. 2). సత్తుపల్లి నియోజకవర్గంలో 82 485 మంది రైతులకు గాను 81.92 కోట్ల రూపాయలు అందచేత. 3) పాలేరు నియోజకవర్గ నియోజకవర్గం లో 76,628 మంది రైతులకు గాను 74.0 కోట్లు అందజేత. 4) మధిర నియోజకవర్గంలో 85,803 మంది రైతులకు గాను 86.36 కోట్లు అందజేత. 5). వైరా నియోజకవర్గంలో 62657 మంది రైతులకు గాను 71. 06 కోట్ల అందజేత. 6) ఇల్లెందు నియోజకవర్గంలో 1203 మంది రైతులకు గాను 1.04 కోట్లు జమ చేత. మొత్తంగా ఖమ్మం జిల్లాలలో 3,25,505 మంది రైతులకు గాను 33,346 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.




## సర్వజ్ఞ విద్యాసంస్థలో వనమహోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జూలై 4, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సర్వజ్ఞ విద్యాసంస్థలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి వివిధ రకాల నీడనిచ్చే, ఫలవృక్షాలు, ఔషధ మొక్కలను నాటారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని దాని సంరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.."నేటి మొక్కలే రేపటి జీవనాధారం. పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలి. ప్రకృతిని రక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలం" అని అన్నారు. సంస్థ డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ అందరిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో చురుగ్గా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్..

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రభాతవార్త ఖమ్మం జూలై 4:** ఖమ్మం జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, చురుగ్గా కొనసాగుతుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలియజేశారు. కొత్త ఓటర్లను చేర్చుకోవడం, చనిపోయిన వారిని ఓటర్ జాబితాల నుండి తొలగించడం, ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేపట్టటం ఈ ప్రక్రియలో చేస్తారని తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా ఎన్యుమ రేషన్ ఫారాలు పంపిణీ ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలియజేశారు. పంపిణీ చేసిన ఫారాలు ను పూర్తి చేసి, తిరిగి సేకరించే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతుందని అన్నారు. అర్హులైన వారందరూ తమ వివరాలను సకాలంలో అందించాలని కలెక్టర్ కోరారు జిల్లా లో 1460 మంది బూత్ లెవెల్ అధికారులు ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో నిమగ్నమై పని చేస్తున్నట్లు తెలియజేశారు జిల్లావ్యాప్తంగా 98.82 శాతం ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తి చేసినట్లు ఇప్పటివరకు 11.85 ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటలేషన్ ప్రక్రియ పూర్తయినట్టు తెలియజేశారు. స్వీకరించిన ఫారాలు డిజిటలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లుగా దీనివల్ల ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందుతుందని తెలియజేశారు. ఓటర్లకు సహకరించడానికి మున్సిపల్, మండల కేంద్రాలలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలియజేశారు. సహాయక కేంద్రాల బాధ్యతలు ప్రజల సందేహాలు తీర్చడంతో పాటు ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సహకరిస్తారని తెలియజేశారు.

## వర్షాల ధాటికి కూలిన ఇల్లు రోడ్డున పడ్డ పేద కుటుంబం

**అశ్వారావుపేట అర్బన్, జూలై 4 ప్రభాతవార్త:**
ప్రకృతి కన్నెర్ర జేస్తే పేదవాడి బతుకు ఎలా ఛిన్నాభిన్నం అవుతుందో చెప్పడానికి ఈ సంఘటనే నిదర్శనం. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని దబ్బతోగు కాలనీలో ఓ పేద కుటుంబం నిలు వ నీడ లేక రోడ్డున పడింది. కాలనీకి చెందిన సున్నం శ్రీదేవి అనే




పేద మహిళ నివాసం ఉంటున్న తాటాకు ఇల్లు వర్షాల ధాటికి పూర్తిగా తడిసిపోయింది. మట్టి గోడలు నానిపోవడంతో ఒక్కసారిగా కుప్పకూలి పోయాయి. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే, తలదాచుకునే నీడ కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. ఇంట్లో ఉన్న సామాగ్రి, తిండి గింజలు అన్నీ మట్టి దిబ్బల కింద పడి పాడైపోయాయి. రెక్కాడితే గానీ డొక్కాడని మా బతుకులకు ఈ వర్షం కోలుకోలేని దెబ్బ కొట్టింది. ఉన్న ఒక్క చిన్న ఇల్లు కూలిపోయింది. పిల్లలతో ఈ వానలో ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదు. రోడ్డుపైనే చలికి వణుకుతూ కూర్చున్నాం. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని బాధితురాలు శ్రీదేవి వాపోయింది.

## దమ్మపేటలో ఉపాధిహామీ సోషల్ ఆడిట్

**దమ్మపేట, జూలై 4 ప్రభాతవార్త:**
దమ్మపేట మండలంలో 2025!!26 ఏడాదికి గాను ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు సంబంధించి శనివారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. 31 గ్రామపంచాయతీలలో ఆడిట్ రిపోర్టును నాలుగు ఏడు 26న మల్లారం రైతు వేదిక నందు ప్రజా వేదిక నిర్వహించి చర్చించారు. ప్రజావేదిక ప్రిసైడింగ్ అధికారిగా డిఆర్‌డిఎ ఎపిడి విజయభాస్కర్ రెడ్డి, ప్రత్యేక అధికారి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. తనిఖీలో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్వహించవలసిన రిజిస్టర్లు పూర్తిస్థాయిలో లేని వారికి పెనాల్టీ లు, మస్టర్‌లు సరిగా నిర్వహించని ఫీల్డ్ అసిస్టెంట్ల చేసిన తప్పులకు



రికవరీలు, పెనాల్టీ విధించారు. కొలతలలో వచ్చిన తేడాలకు టీ ఎ ల నుండి రికవరీలు ఆదేశించారు. మొత్తం ఉపాధి హామీ పథకంలో మూడు కోట్లు 60 లక్షలు ఖర్చు చేయగా దీనికిగాను రూ.20600లు రికవరీచేయగా, పెనాల్టీ 6000లు వేయగా మొత్తం రూ.26,600/ రావడం జరిగింది. ఈ క్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ అందరూ పంచాయతీ సెక్రటరీలు జిపి స్థాయిలో అన్ని రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, ఎఫఎలు టి ఏ లు పనులు సక్రమంగా నిర్వహించాలని, మాస్టర్లు ఎం బుక్కులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ డి రామారావు, ఎసఆర్పి నరసయ్య, ఏపీవో సుధాకర్, విజిలెన్స్ అధికారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి పీటలపైనే ఓటరు ఫామ్ పూర్తి

**అశ్వారావుపేట అర్బన్, జూలై 4 ప్రభాతవార్త:**
మండలంలోని వేదాంతపురం గ్రామంలో అరుదైన, బాధ్యతాయుతమైన సంఘటన చోటుచేసుకుంది. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బూత్ లెవల్ అధికారి వివాహ వేదికపైనే నూతన వరుడికి ఓటరు నమోదు/సవరణ ఫామ్ అందజేశారు. గ్రామానికి చెందిన వార్డు సభ్యులు గెడ్డం మహాలక్ష్మి ్మబజారు దంపతుల కుమారుడు నాగేంద్ర లక్ష్మీ ్మ స్వాతిల వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పెళ్లి పీటలపై ఉన్న వరుడు నాగేంద్రకు బీఎలఓ ఓటరు నమోదు/సవరణ ఫామ్ అందించగా, బీఆరఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ స్వయంగా వివరాలు నమోదు చేసి, పెళ్లి పీటలపైనే ఫామ్‌ను పూర్తి చేయించారు. అనంతరం పూర్తి చేసిన ఫామ్‌ను బీఎలఓకు అందజే శారు. ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిచెప్పేలా పెళ్లి వేడుక మధ్యలోనే జరిగిన ఈ వినూత్న కార్యక్రమం అక్కడికి వచ్చిన అతిథులను విశేషంగా



ఆకట్టుకుంది. ఈ వివాహ వేడుకకు హాజరైన డాక్టర్ బుక్య ప్రసాద్, వార్డ్ కౌన్సిలర్ జ్యోతి, కసాని చంద్రమోహన పద్మ. సర్పంచ్ తోట వెంకటమ్మ, మాజీ సర్పంచ్ ప్రసాద్, తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు

## ఘనంగా వంగవీటి రంగ జయంతి వేడుకలు

**దమ్మపేట రూరల్ జూలై 4 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం సెంటర్లో మున్నూరు కాపు



సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగ 79 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కాపు నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీనత వర్గాల అభివృద్ధికి రంగ విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్న శెట్టి యుగంధర్, చిట్టిబాబు, సత్యనారాయణ, పగడా రాంబాబు, సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం రోశయ్య జయంతి కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, జూలై 4 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో శనివారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకను మండల కేంద్రం అశ్వారావుపేటలో వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం, ఛాంబరఆఫ్ కామర్స్



ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక భద్రాచలం రోడ్డులో పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా, ఆర్థికమంత్రిగా ఎన్నో పదవులు అలంకరించి సేవలందించారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరరావు, కొనిజర్ల ఉమా మహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కంచర్ల భాస్కరరావు, శీమకుర్తి శ్రీనివాసరావు, ముత్తా సుమాకర్, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, జల్లిపల్లి దేవరాజు, సమయమంతుల మోహన్ గంగాధర్ రావు, యశోద వెంకటరావు, శీమకుర్తి సుబ్బారావు, పోలేపల్లి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

**దమ్మపేట, జూలై 4 ప్రభాతవార్త:**
దమ్మపేటలో నూతనంగా సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె శ్రీనివాస్ రావుకు దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్ విన్నవించారు. శనివారం కొత్తగూడెం జిల్లా కోర్టుకు వచ్చిన జస్టిస్ శ్రీనివాస్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి చిరు సత్కారం చేసి పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కోర్టులో సిబ్బంది చాలా తక్కువగా ఉండడం వల్ల ఇబ్బంది కలుగుతుందని, త్వరగా కోర్టు సిబ్బందిని నియమించాల్సిందిగా అభ్యర్థించారు. అలాగే దమ్మపేట కోర్టులో న్యాయదేవత విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వవాల్సిందిగా కోరగా జస్టిస్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లక్కినేని నరేంద్రబాబు, ట్రెజరర్ తామ బాలరాజు, స్పోర్ట్స్ సెక్రటరీ తిర్నాటి సంజయ్, ఆర్గనైజషన్ సెక్రటరీ నల్లపు ఉదయ్ కుమార్, ఈసీ మెంబర్ 2 గద్దల అప్పారావు, మహిళా న్యాయవాది కాలం సంధ్యారాణి పాల్గొన్నారు.






## నల్లకుంట అసైన్డ్ భూములు పై వివాదం

### ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని రైతులు విజ్ఞప్తి

**దమ్మపేట రూరల్ జూలై 4 ప్రభాతవార్త :**
దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలోని సర్వే నెంబర్ 273/1 అసైన్ భూములపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదం నడుస్తుంది. ఈ భూ వివాదంపై శనివారం బాధిత రైతులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమ సమస్యలను వివరించారు. దశాబ్ద కాలం నుంచి ప్రభుత్వం తమకు హక్కులు కల్పించిన భూమి లో సాగు చేసుకుంటున్నామని, ఈ



భూములపై కొందరు పెద్దలు కన్నేశారని ఆరోపించారు. నిరుపేదలైన తమ భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, నిరుపేదలైన కోర్టులో పోరాడుతున్నామని తెలిపారు. హైకోర్టు స్పష్టమైన ఆదేశాల ఇచ్చినప్పటికీ రాష్ట్ర నాయకుడు అండతో తమపై అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. మా ప్రాణాలు పోయినా సరే ఈ మట్టిని వదలం ఈ మాఫియా నుండి మమ్మల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని తెలిపారు. తమ జీవనాధారం పూర్తిగా భూమిపై ఆధారపడి ఉందని వివాదం కారణంగా కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయని రైతులు తెలిపారు. ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు వ్యవహారాన్ని పరిశీలించి భూములు పై విచారణ జరిపి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు జంగాల వెంకటేశ్వరరావు, మళ్ల కమల,బొగ్గం శివ, బొగ్గం రాజు, గోళ్ళ భవాని కృష్ణ, గట్ల సర్వేశ్వరరావు, మల్ల వెంకటేశ్వరరావు తదితర బాధ్యత రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

## మల్లారం రామాలయ నిర్మాణానికి రూ. 3 లక్షల విరాళం

### సహకరించిన రావు గంగాధరరావు, సర్పంచ్ రాధా చలపతిరావు

**దమ్మపేట రూరల్ జూలై 4 ప్రభాతవార్త :**
మల్లారం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రామాలయ నిర్మాణానికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు రావు గంగాధర రావు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ నిధిని అందజేశారు. ముష్టిబండ గ్రామ పంచాయతీ సర్పంచ్ సిద్ధిన రాధా చలపతిరావు, మల్లారం నెంబర్ గుజ్జుల శ్రీనివాసరావుల సహకారంతో ఆలయ నిర్మాణ ముఖద్వారం లేదా పనుల నిమిత్తం రూ.3 లక్షల రూపాయల భారీ విరాళాన్ని గ్రామ పెద్దలు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పండు బాబు (రవిశంకర్), కారుమంచి పుల్లారావు, బుద్ధ రాజు, సిద్ధన కేశవులు, కారుమంచి శ్రీకాంత్, భేతి గుండమ్మ, గార్ల తదితరులు పాల్గొన్నారు.



## పర్యవేక్షణ లోపమే మైనర్ బాలిక అదృశ్యం

**నిబంధనలకు త్రిలోదకాలు తల్లిదండ్రుల తోనే విద్యార్థులను పంపించాలి:**

**విజిలెన్స్ అధికారులు**

*కారేపల్లి జులై 5 ప్రభాతవార్త*

1తల్లిదండ్రులతోనే విద్యార్థులను హాస్టల్ నుండి బయటకుపంపించాలి: విజిలెన్స్ అధికారులుకారేపల్లి,జులై 5: మైనారిటీగురుకుల పాఠశాలలో విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాలలు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలు పాటించకపోవడంతో పాటు పర్యవేక్షణ లోపంతో కొన్ని సంఘటనలు జరుగుతున్న మార్పు రాకపోవడం విచారకరం.కారేపల్లిలోని మైనార్టీ గురుకులంలో. శుక్రవారం సాయంకాలం విద్యార్థిని(మైనర్ బాలిక) హాస్టల్ నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడం పై శనివారం సంబంధిత అధికారులు పాఠశాలకు చేరుకుని విస్తృత స్థాయిలో విచారణ చేపట్టారు.ఎట్టికేలకు ఆబాలిక జాడ తెలుసుకొని కారేపల్లి పోలీస్ స్టేషన్ కు సంబంధితులను అప్పగించడంతో పోలీసులు భరోసా కేంద్రానికి తరలించారు.దీనికి బాధ్యులైన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గురుకుల పాఠశాలలో తల్లిదండ్రులు లేక అధికారికంగా గుర్తింపు పొందిన సంరక్షకులు స్వయంగా వస్తేనే విద్యార్థులను పాఠశాల నుంచి పంపించాలన్న నిబంధనలను పక్కనబెట్టి, సరైన ధృవీకరణ లేకుండానే ఓ విద్యార్థినిని బయటి వ్యక్తులతో పంపించిన ఘటనపై మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన విజిలెన్స్ అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విజిలెన్స్ అధికారుల సమాచారం ప్రకారం ఫోన్‌లో మాట్లాడిన వ్యక్తి వివరాలను నిర్ధారించకుండా,అతడి గుర్తింపును పరిశీలించకుండా,ఎలాంటి ధృవీకరణ ప్రక్రియ పాటించకుండా విద్యార్థినిని బయటకు పంపడం తీవ్రమైన నిరక్ష్యమ్ని పేర్కొన్నారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని మీడియాకు వెల్లడించారు.ఈ వ్యవహారంపై ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా,తాను పాఠశాలలోనే ఉన్న సమయంలో ఓ మహిళ విద్యార్థినికి పిన్ని అని, "మా అక్క కూతురు" అంటూ లేఖ రాసి క్లాస్ టీచర్‌ను నమ్మబలికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఇదంతా ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు.ఉపాధ్యాయులు ఈ ఘటనపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.మరోవైపు, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యార్థినిని ఎలా పంపించారని బాలిక తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. విద్యార్థినికి ఏదైనా అపరిణామం జరిగి ఉంటే అందుకు పాఠశాల యాజమాన్యం,ముఖ్యంగా ప్రిన్సిపల్ బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు ఆక్షేపిస్తున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా, రాత్రి వేళల్లో ప్రిన్సిపల్ విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదని, బాధ్యతలను కాంట్రాక్ట్ బేసిక్ టీచర్లకు అప్పగించి సాయంత్రం ఐదు గంటలకే నివాసానికి వెళ్లిపోతున్నారని కొందరు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.విద్యార్థుల భద్రత వంటి అత్యంత కీలక అంశాల్లో యాజమాన్యం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా ప్రభుత్వం ప్రవేశపెట్టాలి

**డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సింహాద్రి యాదవ్**

*కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాయిధరైతాంగ పోరాటానికి రక్త తర్పణం చేసి అంకురార్పణ చేసిన దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట స్ఫూర్తిగా నిలిచిపోయారని,వారి జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియడం కోసం విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ప్రభుత్వం అధికారికంగా ప్రవేశపెట్టాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, అఖిల భారత



యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో, ఖమ్మం లోని లకారం ట్యాంక్ బండ్ పైన దొడ్డి కొమరయ్య80 వ,వర్ధంతిని పురస్కరించుకొని శనివారం చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలవేసి మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నాటి నైజాం పరిపాలనకు, వెట్టి చాకిరి నిర్మూలనకు, అరాచకాలు సృష్టిస్తున్న రజాకార్ల పాలనకు విసునూరు దేశముఖ్ రామచంద్ర రెడ్డి దొరల పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ఎర్ర జెండా నీడలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి దొరల గడీలను బద్దలు కొట్టే క్రమంలో తుపాకీ తూటాలకు బలి అయిన దొడ్డి కొమర ఈనాటి ప్రతి ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని, తెలంగాణను గుర్తుచేసుకున్నప్పుడల్లా మొట్టమొదట దొడ్డి కొమరయ్యను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలందరికీ ఉందని, ఈ విషయం భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ అన్నారు.తెలంగాణ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి ప్రాణాలు త్యాగం చేసిన యాదవులకు జనాభా నిష్పత్తిలో రాజకీయప్రాతినిధ్యం కల్పించకపోవడం దురదృష్టకరమని, యాదవులు, కురుమలు వర్గాలు, రాజకీయాలకతీతంగా ఐక్యమైతే ఏదైనా సాధించుకోవచ్చని, మన హక్కుల్ని మనం సాధించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మొరిమేకల కోటయ్య, కొమ్మినేపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లిఖార్జున రావు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు,శీలం పుల్లయ్య వాకదాని కోటేశ్వరరావు, పొదిలి భూపతి యాదవ్, పాటిబండ్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, బాధవత్ నాగరాజు దేరంగుల తిరపయ్య, వాకదానివల రాజు యాదవ్, జలగం శ్రీను,మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, బొమ్మగాని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**చేసిన మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి.**

*ఏన్కూరు, జూలై 04, ప్రభాత వార్త :*

మండల పరిధిలోని నాచారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు..పాఠశాల ఉపాధ్యాయు లు విద్యార్థుల శ్రేయస్సు కొరకు 10 సైకిళ్లను మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి చేతుల మీదుగా వితరణగా అందజేశారు.మండల పరిధిలోని గంగుల నాచారం..కాలనీ నాచారం..శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సమీపం లోని విద్యార్థులు కాలినడకన పాఠశాలకు రాలేక ఇబ్బంది పడుతున్నారు.ఈ ఇబ్బందులను గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్లపు రామకృష్ణ..ఉపాధ్యాయులు అంత కలిసి వారి సొంత డబ్బులతో 60 వేల రూపా యలతో సైకిళ్లను కొనుగోలు చేసి బాల బాలికలకు అందజేశారు.సొంత డబ్బులతో విద్యార్థులకు సైకిళ్ల బహుక రించిన ప్రధానోపాధ్యాయుడు..ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి వాసవిదేవి ప్రత్యేకంగా అభినందిం చారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి మాట్లాడుతూ..సైకిళ్లు తీసుకున్న విద్యార్థులు స కాలంలో పాఠశాలకు రావాలని..బాగా చదివి మంచి మార్కులు సాధించి. .అటు పాఠశాలకు..ఇటు ప్రభుత్వానికి.. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు..పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు.ఈ కార్యక్ర మంలో టీజీటీటీఎఫ్ మండల అధ్యక్షుడు హతిరాం,విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మి ,ఉపాధ్యాయులు లలిత, ప్రసాద్, న రసింహారావు,గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.



## బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ భూముల అక్రమాలపై గొంతెత్తిన బీజేపీ నాయకుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాము

**నంబూరి రామలింగేశ్వర రావు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి**

*వైరా టౌన్ జూలై 4 (ప్రభాతవార్త)*

బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ భూముల కొనుగోలు మరియు వాటి కేటాయింపులో జరిగిన అక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం పోలీసు బలగాలతో వైరా పోలీస్ ఇన్స్పెక్టర్ పి రామారావు తన సిబ్బందితో అడ్డుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. ఈ నిర్బంధ చర్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వ వాటా 50 శాతం, నాబార్డ్ వాటా 30 శాతం ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ వాటా కేవలం 20 శాతం మాత్రమే ఉంది. అలాంటి ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం, నాబార్డ్ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించి విలువైన భూములను ఒక ప్రైవేటు సంస్థకు తక్కువ ధరకు కేటాయించే ప్రయత్నం చేయడం పూర్తిగా అభ్యంతరకరం. ప్రజల ఆస్తులను ఒక ప్రైవేటు సంస్థకు తారాతత్వం చేసే ఈ చర్యను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.ఈ వ్యవహారంలో జరిగిన అక్రమాలపై ఇప్పటికే ప్రభుత్వానికి పలు మార్లు నివేదికలు, ఫిర్యాదులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సమగ్ర విచారణ చేపట్టకపోవడం బాధాకరం. అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, వాటిని ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులనే అరెస్టు చేయడం ద్వారా తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ భూముల వ్యవహారంపై వెంటనే స్వతంత్ర, పారదర్శక విచారణ జరిపి, అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే అక్రమంగా అరెస్టు చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఆస్తులను కాపాడేందుకు, రైతుల హక్కులను పరిరక్షించేందుకు, బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ భూముల అక్రమాలపై భారతీయ జనతా పార్టీ తన పోరాటాన్ని మరింత ఉద్ధృతంగా కొనసాగిస్తుంది. పోలీసుల అరెస్టు చేసిన వారిలో వైరా పట్టణ అధ్యక్షుడు వెంకటకృష్ణ వైరా రూరల్ మండల అధ్యక్షుడు దోసపాటి కళ్యాణ్ రావు,వైరా పట్టణ సెక్రటరీలు రాయల కృష్ణారావు, శ్రీనునాయక్, టి కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

*వైరా టౌన్ జులై 4 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగల హక్కులు, భూములు, అటవీ హక్కులు, విద్య, ఉపాధి, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ గిరిజన సంఘం (టి జి ఎస్) రాష్ట్ర 4వ మహాసభల నిర్వహణలో భాగంగా ఆహ్వాన సంఘం ఏర్పాటు విస్తృత సమావేశం ఈరోజు ఉదయం, 10.30 గంటలకు హైదరాబాద్‌లోని మలక్‌పేట్, హైహార్ట్ హాల్ (డి.వి. టవర్ వెనుక, మూసారాంబాగ్ మెట్రో స్టేషన్ సమీపంలో, పిల్లర్ నెం.1494) వద్ద నిర్వహించనున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహాసభల విజయవంతమైన నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ, ఆహ్వాన సంఘం నిర్మాణం, గిరిజనుల సమస్యలు, రాబోయే కాలంలో గిరిజన హక్కుల సాధన కోసం చేపట్టాల్సిన ఉద్యమాలు, పోరాటాల కార్యాచరణపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. కావున రాష్ట్రంలోని గిరిజన మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, యువత, మహిళలు, ప్రజాసంఘాల నాయకులు, గిరిజన సంఘం కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సమగ్ర అభివృద్ధి కోసం ఈ సమావేశం కీలకమైన వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.



## బిజెపి నాయకుల అక్రమ అరెస్టులు ఖండించిన బిజెపి నేత పొంగులేటి...

**సత్తుపల్లి జులై 4 ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలం బుగ్గపాడు ఫుడ్ పార్క్ లో జరిగిన అవినీతి అక్రమాలపై నియోజకవర్గంలో బిజెపి నాయకులు చేస్తున్న పోరాటాన్ని పోలీసులు అడ్డగించి ముందుస్తూ అరెస్టులు చేయటాన్ని బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక సహాఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగిలేటి సుధాకర్ రెడ్డి ఖండించారు. అక్రమ టెండర్లను వెంటనే రద్దు చేయాలని, కొత్త టెండర్లను ఆహ్వానించాలని, బుగ్గపాడు భూ కేటాయింపులు నిధులు వినియోగంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పొంగులేటి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. బిజెపి నాయకుల పోరాటాన్ని ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులను శనివారం ముందస్తుగా వైరా, సత్తుపల్లి, పెనుబల్లి, ఏంసూరు, స్టేషన్లో అరెస్టు చేయటం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ అయిన రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్, జిల్లా



ఉపాధ్యక్షులు భాస్కర్ని వీరంరాజు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా కార్యదర్శి పాలా సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ, బానోత్ విజయ్, గొర్ల ప్రభాకర్ రెడ్డి, బండి వెంకటరెడ్డి, ప్రముఖదాంత వైద్యులు డాక్టర్ నూతల కంటి పెద్దిరాజు, నూతల కంటి మోనిక, తదితర నాయకులను అరెస్టు చేయటం పట్ల వారితో డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఫోన్లో సంప్రదించారు.




## విద్యార్థిని చదువుకు స్ఫూర్తినిచ్చిన స్ఫూర్తి ఫౌండేషన్

**కల్లూరు, జులై 04, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం చంద్రుపట్ల జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో చదివి ఎస్ ఎస్ సి లో 571 మార్కులతో మండల ర్యాంక్ పొంది బాసర ఐ ఐ టి లో సిటు సాధించిన రామిశెట్టి సాయి వెన్నల కు స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో నర్సింగ్ (యూ ఎస్ ఏ ) ధాత ద్వారా 15200 ఆర్థికసహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి కాటంనేని విజయలక్షి ్మ, ఉప సర్పంచి రాధాకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగమణి , స్ఫూర్తి కమిటీ సభ్యులు చేతుల మీదుగా చెక్కును శనివారం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కాటంనేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇంతటి సహాయాన్ని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ కి, మరియు ధాతలకు విద్యార్థిని తల్లి గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జీఎం స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో సమస్యలపై సమీక్ష...

**- చెల్లించిన హెచ్ఆర్ఏపై రికవరీ నిలిపివేయాలని ఏఐటీయూసీ వినతి....**

**సత్తుపల్లి జూలై 4 ప్రభాతవార్త:**

సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో స్ట్రక్చర్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో గత మూడు కమిటీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించడంతో పాటు, వివిధ పెండింగ్ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జేవీఆర్ఓసీ, సీహెచ్‌పీ, కిష్టారం ఓసి, కార్మికులకు గతంలో చెల్లించిన హెచ్ఆర్ఏపై చేపట్టిన రికవరీని వెంటనే నిలిపివేయాలని కోరుతూ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి ప్రత్యేక వినతిపత్రాన్ని సమర్పించారు. కార్మికుల తప్పిదం లేకుండా చెజేల్లించిన



మొత్తాలను తిరిగి వసూలు చేయడం సమంజసం కాదని, సంబంధిత ఉత్తర్వులను ఉపసంహరించుకుని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. సమావేశంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం తరపున బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్. సుధాకర్, జాయింట్ కార్యదర్శి ఆర్. భరణి, బ్రాంచ్ కౌన్సిల్ సభ్యుడు ఎల్. సుశీల్ కుమార్ పాల్గొని కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ప్రస్తావించిన అంశాలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

## కిష్టారం ఓసీ పిట్ సెక్రటరీగా షణ్ముఖ చారి

**సత్తుపల్లి జూలై 4 ప్రభాతవార్త:**

సత్తుపల్లి ఏరియా పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ (ఓసీ) నూతన పిట్ సెక్రటరీగా షణ్ముఖచారినినియమించినట్లు ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు శనివారం పత్రికలకు తెలిపారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ మేనేజర్ రామకృష్ణకు షణ్ముఖ చారిని పరిచయం చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, కిష్టారం ఓపెన్ కాస్ట్ ఉద్యోగులతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి షణ్ముఖ చారి కృషి చేయాలని సూచించారు. అలాగే యాజమాన్యంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, కార్మికుల సంక్షేమం కోసం అందరినీ కలుపుకుని ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ఈ



కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీలు నాగ ప్రకాష్, మురళీకృష్ణ, జేవీఆర్ పిట్ సెక్రటరీ సీతారామరాజు, కేడం కోటేశ్వరరావు, ఇక్బాల్, రాజశేఖర్, శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## వేంసూర్ మండలంలో పలు కార్యక్రమాల్లో హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి

**వేంసూర్, జూలై 4, ప్రభాతవార్త:**



వేంసూర్ మండలం రాయుడు పాలెం గ్రామం లో శనివారం రోజు ఆలయ కమిటీ చైర్మన్ లు, ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా. రాగమయి దయానంద్ గ్రామం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ గా వడ్లమూడి నరసింహరావు, 5 గురు కమిటీ సభ్యులు, రాయుడు పాలెం గ్రామం లో బెండాలపాడు వీరన్న వీరభద్రుడు గుడి చైర్మన్ గా కాకాని శ్రీనివాస్ రావు, 5 గురు కమిటీ సభ్యులు కు శుభాకాంక్షలు తెలియజేసారు. పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రాయుడుపాలెం సర్పంచ్, నాయకులు మేడా వెంకటేశ్వర రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, మండల కార్యకర్తలు, భక్తులు ప్రజలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు...

**సత్తుపల్లి జూలై 4 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రిహనా కమల్ పాషా, కమిషనర్ కే నరసింహం ఆధ్వర్యంలో శనివారం స్వర్గీయ రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా స్వర్గీయ రోశయ్య ఆనాడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని ఆయన సేవలో ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, విరువాడ అపర్ణ నాగభూషణం, పలువురు



కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నెరవేరుతున్న డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు సమస్య....

**- ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎమ్మెల్యే, కలెక్టర్**

**- పొలాల మధ్య పూర్వం రోడ్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్...**

**సత్తుపల్లి జూలై 4 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణ శివారు జెవిఆర్ పార్కు సమీపంలో డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న 100 కుటుంబాల వారికి దాదాపు మూడేళ్ల నుంచి డ్రైనేజీ వ్యవస్థ లేక, ఇళ్లలోవాడుకున్న నీరు వర్షపు నీరు ఎటు వెళ్లడానికి వీలు లేకనిల్వ ఉండి అట్టి నీరు దోమలు సేరి దుర్వాసనతో నాన రకాల వ్యాధులతో అవస్థలు పడుతున్న విషయం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా పాలకవర్గానికి, పలుసార్లు కాలనీవాసులు సమస్యను వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇట్టి డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు నిర్మించారే తప్ప వాళ్ళకి మిగతా సౌకర్యాలు కల్పించడంలోపట్టించుకోలేదనికాలనీవాసులుపేర్కొంటును న్నారు. ఇటీవల కాలంలో డబుల్ బెడ్ రూమ్ నుంచి దాదాపు 26 లక్షల రూపాయల వ్యయంతో మున్సిపాలిటీ పాలకవర్గం నిర్మించింది అయినప్పటికీ డ్రైనేజీలో నీళ్లు నిలువ ఉంటున్నాయి తప్ప ఇవి కూడా బయటికి వెళ్ళటానికి సౌకర్యం లేదు. ఇట్టి డ్రైనేజీ లో ఉన్నటువంటి నీరు బయటకు వెళ్ళటానికి డబుల్ బెడ్ రూమ్ లకు తూర్పు వైపుగా ఉన్న పొలాల్లో పూర్వం 20 అడుగుల వెడల్పుతో రహదారుండేదని రెవిన్యూ రికార్డులు బట్టి తెలుస్తుంది. ఇట్టి పొలాల మధ్య పూర్వం ఉన్న రహదారిని తిరిగి నియమిస్తే సైడ్ డ్రైన్స్ లోని ఉన్న నీరు సమీపంలోని తమ్మిలేరువాగులోకిబయటికి వెళ్ళటానికి సులువుగా ఉంటుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు.

డబల్ బెడ్ రూమ్ వాసులు పడుతున్న డ్రైనేజీ వ్యవస్థ సమస్యపై పొలాల మధ్య పూర్వం ఉన్న 20 అడుగుల వెడల్పు రోడ్డు నిర్మించేందుకు రైతులతో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్పాషాపాలకవర్గం, మున్సిపల్ కమిషనర్ కె నరసింహా, లు రైతులతో సంప్రదించి సమస్యను ఒక కొలిక్కి



తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఈ విషయంలో ఎమ్మెల్యే దంపతుల సూచనలు మేరకు తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, సిబ్బందికి నక్స ప్రకారం పూర్వ రహదారిని తిరిగి ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వటం జరిగింది. రైతులు సైతం ఈ సమస్య కు స్పందించి సానుకూలంగా అర్థంచేసుకొని ముందుకు రావడంతో రెవెన్యూ అధికారులు సర్వేయర్లు నక్సా ప్రకారం పూర్వ రోడ్డు సరిహద్దులు ఏర్పాటు చేసే పనిలో శనివారం నిమగ్రిమయ్యారు. ఎప్పటినుంచో ఇబ్బంది పడుతున్న డబుల్ బెడ్ రూమ్ వాసులడ్రైనేజీ సమస్య త్వరలో తీరనుంది.

## సర్ కార్యక్రమంలో బిఎల్ఏలు అప్రమతంగా ఉండాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

ఖిసర్ఖి కార్యక్రమంలో ఓట్ల తొలిగింపు కాకుండా బిఎల్ఏలు అప్రమతంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. నేలకొండపల్లి లోని ఎస్సీ, బీసీ కాలనీ వాసులకు రేషన్ దుకాణం దూరం ఉండటంతో ఆ కాలనీ వాసులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రేషన్ షాపును కాలనీకి షిఫ్ట్ చేయించారు. కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణంను శనివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. కాలనీ వాసులు మంత్రి చిత్ర పటం కు పాలతో అభిషేకం చేశారు. కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన చెప్పారు. కాలనీలో మంచినీటి కొరత నివారించేందుకు రూ.50 లక్షలతో వాటర్ ట్యాంక్ మంజూరు చేయించినట్లు చెప్పారు. అనంతరం, స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య,బచ్చలకూరి నాగరాజు, జగ్రిపోతుల అంజని, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, పసుపులేటి శ్రీలత, పసుపులేటి ఉపేందర్, యడవల్లి నాగరాజు, రాయపూడి రోహిత్, మన్నె నరేష్, కడియాల నరేష్, నల్లాని మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి -

**పీఆర్సీని ప్రకటించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి**

*కూసుమంచి, జూలై 4 (ప్రభాతవార్త ) :*

ఉపాధ్యాయులకు భోజనాలు, టిఫిన్లు అందిస్తామని ప్రకటించడం కంటే, వారి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంపైనే ప్రభుత్వం దృష్టి సారించాలని పీఆర్టీయూ కూసుమంచి మండల అధ్యక్షులు శీలం ఆంజనేయులు అన్నారు. పీఆర్టీయూ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెంబర్షిప్ అండ్ జనరల్ ఫండ్ క్యాంపెయిన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పీఆర్సీని తక్షణమే ప్రకటించి అమలు చేయాలని, ఉపాధ్యాయులకు రావలసిన అన్ని పెండింగ్ బకాయిలను ఆలస్యం చేయకుండా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నూతన హెల్త్ స్కీమ్ను పూర్తిస్థాయిలో అమలు చేసి, రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉపాధ్యాయులు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా వైద్య సేవలు పొందేలా హెల్త్ కార్డులను వెంటనే జారీ చేయాలని కోరారు.ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీ ఎస్ )ను రద్దు చేసి, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపి ఎస్ )ను అమలు చేయాలని అన్నారు. అలాగే ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించి, దసరా లోపు ప్రమోషన్లతో కూడిన బదిలీలను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.సంఘటిత శక్తితోనే ఉపాధ్యాయుల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి ఉపాధ్యాయుడు పీఆర్టీయూ సభ్యత్వం తీసుకుని సంఘ బలోపేతానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, మండల బాధ్యులు శ్రీరాములు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కిసాన్ కపాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*కూసుమంచి, జూలై 4 ( ప్రభాతవార్త ) :*

కిసాన్ కపాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి రైతులకు సూచించారు. శనివారం కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో పథకం ద్వారా పత్తి విత్తనాలను 100శాతం రాయితీతో రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రభుత్వం 2026-27 నుండి 2030-31 వరకు మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (కిసాన్ కపాస్)" కార్యక్రమాన్ని ప్రారంభించిందనీ ,దీని ప్రధాన లక్ష ్యం పత్తి దిగుబడి, నాణ్యత రైతుల ఆదాయాన్ని పెంపొందించడమని తెలిపారు. కాపాస్ కాంతి అధిక పత్తి ఉత్పాదకత పథకం , జాతీయ ఆహార భద్రత పథకం (2026-27) ద్వారా అధిక సాంద్రత సాగు విధానం దగ్గర సాలు పద్ధతి సాగు పద్ధతుల ద్వారా పత్తి ఉత్పాదకతను పెంచాలనే లక్ష ్యంతో రైతులకు పత్తి విత్తనాలను పంపిణీ చేశారు.అధిక సాంద్రత పత్తి పద్ధతిలో ఎకరాకు ఆరు ప్యాకెట్లు, దగ్గర సాలు పత్తి పద్ధతిలో ఎకరాకు నాలుగు ప్యాకెట్లు, సమగ్ర పంట యాజమాన్యం పద్ధతిలో ఎకరాకు రెండు ప్యాకెట్లు ఇవ్వబడతాయని, అధిక సాంద్రత పత్తిలో ఒక ఎకరాకు సుమారు 90చొప్పున 15 సెం.మీ. దూరంలో నాటితే సుమారు 23,700 మొక్కలు, అదే దగ్గర సాలు పద్ధతిలో 90 చొప్పున 30 సెం.మీ. దూరంలో నాటితే సుమారు 11,850 మొక్కలు, సాధారణ పద్ధతిలో 90 చొప్పున 60 సెం.మీ. దూరంలో నాటితే సుమారు 5,925 మొక్కలు ఉంటాయనీ,ఈ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని, తక్కువ సమయంలో అనగా 5 నెలలకాలంలో పంట పూర్తి అవుతుందని, ఈ విధానంలో 80శాతం పత్తి ఒకేసారి వస్తుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణం పరిస్థితులలో ఈ విధానం మేలని తెలిపారు. కావున ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్బుక్ జిరాక్స్లతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరని, ఒక రైతుకు గరిష్టంగా 2.5 ఎకరాల వరకు మాత్రమే ఉచితంగా పత్తి విత్తనాలు అందజేయబడతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్, రైతులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి శ్రేణులు కృషి చేయాలి

**మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు**

*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి శ్రేణులు నిరంతరం కృషి చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని బిజెపి పార్టీ కార్యాలయం నందు యువ పురుషుడు స్వామి వివేకానంద వర్ధంతి, తెలంగాణ తొలి పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద, దొడ్డి కొమరయ్య ల చిత్రపటాలకు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు షేక్. షరీఫుద్దీన్, మండల బిజెపి నాయకులు సూరెపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినూద్దీన్, తేజవత్ నాగరాజు,బానోత్ శ్రీనివాస రావు, తేజవత్ హనుమంత్, మూడు రమేష్, తేజవత్ గోపి, తేజవత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






## కట్టుకాచారంలో విద్యా ప్రవేశ్ ను ప్రారంభించిన ఎంఈఓ బి.చలపతిరావు

*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

కట్టుకాచారం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల నందు శనివారం విద్యా ప్రవేశ్ కార్యక్రమంను నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు ప్రారంభించారు. ఈ ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అంటే విద్యార్థులకు భయం పోగొట్టి ఆడుతూ పాడుతూ బడికి అలవాటు చేసే కార్యక్రమంను ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిందన్నారు. 12 వారాల పాటు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. పిల్లల శారీరక, మానసిక వికాసం, సామాజిక భావోద్వేగం, ఎదుగుదల, ఆరోగ్యం, పరిశుభ్రత పై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారని చెప్పారు. పుస్తకాలతో పని లేకుండా మూడు నెలల పాటు ఇండోర్, ఆవుట్ డోర్ ఆటలు, బొమ్మలు గీయటం, మట్టితో వస్తువులు తయారు చేయించటం, చిన్న చిన్న కథలు చెప్పటం వంటి వాటి ద్వారా పిల్లలను భాగస్వామ్యులను చేయనున్నట్లు తెలిపారు. విద్యా ప్రవేశ్ కార్యక్రమంప్రారంభంకు అవసరమైన మెటిరియల్ ను అందించిన పాఠశాల ఉపాధ్యాయుడు ఇటిక్యాల సురేష్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాసు, ఉపాధ్యాయులు కళ్యాణి, సురేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

**సిపిఎం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపు**

*నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త:*

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం సిపిఎం శ్రేణులు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం( రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కే.వి. రామిరెడ్డి మాట్లాడుతూ నాటి నైజాం నిరంకుశ పాలనకు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దున్నేవానికి భూమి కావాలని సాగించిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన తొలి వీరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. కొమరయ్య ప్రాణ త్యాగం, ఉద్యమ స్ఫూర్తితో ఉవ్వెత్తున ఎగసిపడిన కెరటంలా ప్రజలు నాటి భూస్వామ్య, రజాకార్ల, పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా సాయుధ పోరును సాగించారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించడమే దొడ్డి కొమరయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ల సుదర్శన్ రావు, వల్లంచెట్ల భాస్కరరావు, మాటూరి శేషగిరిరావు, మందడపు మురళీకృష్ణ, బొడ్డు మధు, నాగేశ్వం రావు, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో గంజాయి కలకలం





## గంజాయి స్మగ్లర్ని అరెస్టు చేసిన పోలీస్

## రూ89 లక్షల రూపాయల విలువైన గంజాయి, కారు, సెల్ఫోన్ స్వాధీనం

**సత్తుపల్లి జులై 4 ప్రభాతవార్త**

సత్తుపల్లిలో గతంలో ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయిని తెచ్చి పొట్లాలు రూపేనా యువకులకు విక్రయిస్తూ గతంలో పోలీసులకు పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి. శుక్రవారం పోలీసుల వాహన తనిఖీల్లో మండల పరిధిలోని రేజర్ల సమీపంలో 166 కేజీల 360 గ్రాముల గంజాయిని పెద్ద ఎత్తున కారులో తరలిస్తూ తనిఖీల్లో పోలీసులకు చిక్కటంతో మరోసారి ఈ ప్రాంతంలో గంజాయి కలకలం రేగింది. మొన్న అంతర్రాష్ట్ర డికాయిట్ ముఠా లక్షకి నాలుగు లక్షలు రెట్టింపు ఇస్తామని ప్రజల్ని మోసం చేసే 12 మంది ముఠాని అరెస్టు చేయగా, నేడు 166 కేజీల గంజాయిని, దాదాపు 89 లక్షల రూపాయల విలువైన గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న స్మగ్లర్ను పోలీసులు అదుపులోకి తీసుకోవటం, వరుస సంఘటనలను సేదించిన పోలీసులను పలువురు ప్రశంసిస్తున్నారు.గంజాయి స్మగ్లర్ అరెస్టు... 166 కేజీల గంజాయి స్వాధీనం...కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపీఎస్ పర్యవేక్షణలో సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి, ఈగల్ టీం,పోలీసులు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా శుక్రవారం ఉదయం రేజర్ల సమీపంలో గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలను శుక్రవారం సిఐ తుమ్మలపల్లి శ్రీహరి పత్రికలకు వివరించారు. ఒడిస్సా రాష్ట్రంలో కార్ డ్రైవర్ గా చేస్తున్న ప్రబీణ్ బాత్ర, అదే రాష్ట్రానికి చెందిన బికారి వద్ద 166 కేజీల 360 గ్రాముల గంజాయిని ఏపీ 39 ఏటి 82 40 నెంబర్ గల కారులో రాజమండ్రి సమీప గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి తీసుకొని హైదరాబాదుబయలుదేరాడు. యంసూరు సమీప ఎగ్జిట్ వద్దకు రాగానే భోజనం నిమిత్తం హైవే దిగి సత్తుపల్లి వైపు వస్తున్నట్లు సమాచారం రావడంతో రేజర్ల సమీపనా వాహనతనిఖీ చేస్తుండగా గంజాయి తో వస్తున్న పై నెంబర్ గల వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని తనిఖీ చేయగా కారు డిక్కి లో ఆరు ప్లాస్టిక్ సంచులతో 80 గంజాయి ప్యాకెట్లను పోలీసులు కనుగొని స్వాధీనం చేసుకున్నారు. 80 ప్యాకెట్లు 166 కేజీల 360 గ్రాములు కాగా కేజీ 50 వేల రూపాయలు చొప్పున మొత్తం విలువ రు 89 లక్షల 13,000 రూపాయలుగా నిర్ధారించే, గంజాయితో పాటు, కారుని, ఒక సెల్ ఫోన్ ని, 500 రూపాయల నగదు ను అతనువద్ద పోలీసులు స్వాధీనం చేసుకొని స్మగ్లింగ్ చేస్తున్న ప్రబిన్ బాత్ర,ను అదుపులోతీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్కు పంపారు.ఈతనితో పాటు గంజాయి యజమాని బికారి, కర్నూలు జిల్లా నంద్యాల కు చెందిన చొక్కా నాగేశ్వరరావు లపై కేసు నమోదు చేయగా వీరిద్దరూ పరారీలో ఉండగా వీరి కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు సిఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు వీరప్రసాద్, ప్రదీప్, ఈగల్ టీం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు మావోయిస్టుల కంచుకోట నేడు పర్యాటక ప్రాంతం



## జాలువారుతున్న " నంబి" జలపాతం

## దట్టమైన అడవిలో పర్యాటకుల సందడి

## పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న చత్తీస్గఢ్ ప్రభుత్వం

**చర్ల,జులై 4, (ప్రభాతవార్త )**





నాడు కాకులు దూరని కారడవిలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ప్రాంతం రెండు దశాబ్దాలుగా మావోయిస్టుల కంచుకోట ఆపరేషన్ కగార్ నాలుగు దశాబ్దాల ఉద్యమ చరిత్రకు అనుమరుగైంది...నేడు ఈ ప్రాంతంలో గిరిజనుల విద్యా వైద్య మౌలిక వసతుల కల్పనోపాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు విశేషకృషి చేస్తుంది.అందులో భాగంగా ఇప్పటికే తెలంగాణా చత్తీస్గఢ్ రాష్ట్రాల అంతర్గత రహదారుల నిర్మాణాలు చేపట్టిన సిజీ ప్రభుత్వం దట్టమైన అడవిలో కర్రిగుట్టలు జలపాతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతుంది.కర్రిగుట్టలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నారు.అదే విధంగా కర్రిగుట్టలలో సహజ సిద్దంగా వెలసిన నంబీ జలపాతం ప్రాంతాని సుందరీకృతంగా మలుస్తున్నారు.బీజాపూర్ జిల్లా ఊసురు బ్లాకు పరిధిలోని నంబి గ్రామానికి మూడు కిలోమీటర్లు ఉన్న జలపాత ప్రాంతానికి పర్యాటకులు వెళ్లేందుకు రహదారి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి..ఇప్పటికే నంబీ జలపాతం గురుంచి తెలుసుకున్న తెలంగాణా మహరాష్ట్ర చత్తీస్గఢ్ కు చెందిన పర్యావరణ ప్రేమికులు పెద్ద ఎత్తున ఆ ప్రాంతానికి చేరుకొని ఎత్తైన గుట్టల నుండి జాలువారుతున్న జలపాతాన్ని కనులారా వీక్షి ంచి అనుభూతి చెందుతున్నారు.గతంలో మావోయిస్టుల అలజడి సరైన రహదారి సౌకర్యం లేని కారణంగా ఆ ప్రాంతానికి వెళ్లడానికి బయపడాల్సిన పరిస్థితులు ఉన్నారు..నేడు మావోయిస్టుల భయం వీగిపోవడం రహదారుల అభివృద్ధి మౌళిక వసతుల కల్పనతో నంబి జలపాతం మరింత శోభను సంతరించుకోనుంది..పర్యాటకుల తాడికి పెరిగి నంబి గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాలు సందడి పెరగనుంది..నంబి జలపాతానికి చేరుకోవాలంటే....చత్తీస్గఢ్ లో బీజాపూర్ జిల్లా నంబి గ్రామానికి చేరుకోవాలంటే ప్రధానంగా రెండు రహదారులు ఉన్నాయితెలంగాణా ప్రాంతం నుండి..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం చర్ల మీదగా ఉంజుపల్లి వద్దిపేట పూసుగుప్ప బీమారంపాడు కస్తుర్భాపాడు పూజారికాంకేర్ మీదగా నంబీ గ్రామానికి చేరుకని అక్కడ నుండి జలపాత ప్రాంతానికి వెళ్లాల్సి ఉంటుంది..చత్తీస్గఢ్ లోని బీజాపూర్ జిల్లా నుండి..బీజాపూర్ ఆవుపల్లి గల్గం మీదగా నంబీ గ్రామానికి చేరుకోవచ్చు....

# అనుమతుల్లేవ్... తీసుకోము..!!

## సుదిమల్ల పంచాయతీలో ఓ వాటర్ ప్లాంట్ యజమాని

## శుద్ధ జలం పేరుతో విరివిగా రసాయనాల వినియోగం

## ప్రజల జీవితాలతో చెలగాటం

## ప్రశ్నించే వారికి బెదిరింపులు

## రెవెన్యూ అధికారులు స్పందిస్తారా..?

ఇల్లందు, జూలై 4, ప్రభాతవార్త:

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన వాటర్ ప్లాంట్లు నిబంధనలకు విరుద్ధంగా నడిస్తే వాటి వల్ల కలిగే ప్రమాదం తీవ్రంగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఓ వాటర్ ప్లాంట్ మాత్రం ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే యథేచ్ఛగా కార్యకలాపాలు కొనసాగిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేవని, తీసుకునే ఉద్దేశం కూడా లేదని యజమాని బహిరంగంగానే చెబుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### అనుమతుల్లేకుండానే వ్యాపారం..?

తాగునీటి ప్లాంట్ నిర్వహించాలంటే సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు, నాణ్యత ప్రమాణాలు, కాలానుగుణ పరీక్షలు తప్పనిసరి. కానీ సుదిమల్లలోని ఈ ప్లాంట్లో అలాంటి నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేకుండానే ప్రజలకు నీటిని సరఫరా చేస్తుండటం అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### శుద్ధ జలం పేరుతో రసాయనాల వినియోగం?

నీటిని శుద్ధి చేసే ప్రక్రియలో అవసరమైన పరిమితికి మించి రసాయనాలు వినియోగిస్తున్నారనే ఆరోపణలు గ్రామంలో వినిపిస్తున్నాయి. తాగునీటి నాణ్యతపై ఎలాంటి పరీక్షలు నిర్వహిస్తున్నారో, ప్రజలకు అందిస్తున్న నీరు నిజంగా సురక్షితమేనా అనే అంశంపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### ప్రశ్నిస్తే బెదిరింపులే...

ప్లాంట్ నిర్వహణలో ఉన్న లోపాలపై ప్రశ్నించిన స్థానికులను బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశంపై సందేహాలు వ్యక్తం చేయడం ప్రతి పౌరుడి హక్కు. అలాంటి వారిని భయంభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆరోగ్యంపై నిరక్ష్యం తగదు తాగునీరు నేరుగా ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. నిబంధనలు పాటించని ప్లాంట్ల వల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు చెబు తున్నారు. అందుకే ఇలాంటి వ్యవహారాల్లో అధికార యంత్రాంగం రాజీ లేకుండా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.




రెవెన్యూ, పంచాయతీ, సంబంధిత శాఖలు స్పందిస్తాయా..? అనుమతులు ఉన్నాయా? నీటి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? రసాయనాల వినియోగం నిబంధనల మేరకే జరుగుతోందా? అనే అంశాలపై రెవెన్యూ, పంచాయతీ, ఆహార భద్రత, ప్రజారోగ్య శాఖలు సంయుక్తంగా విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్ నడుస్తున్నట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ఆ బాధ్యతను నిర్వర్తించాల్సిన అధికారులు ఫిర్యాదులను సీరియస్గా తీసుకుని వాస్తవాలను వెలికితీసి, తప్పులు జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో విశ్వాసం నెలకొంటుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## ఏన్కూరులో ఘనంగా వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు.

ఏన్కూరు,జులై 04, ప్రభాత వార్త :
మండల కేంద్రమైన ఏన్కూరులోని ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే..కాపు ఉద్యమనేత..వంగవీటి మోహన్ రంగా జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏన్కూరు ప్రధాన సెంట ర్ లో ఉన్న వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి మున్నూరుకాపు సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి..కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.మోహన్ రంగా అందించిన సేవలను స్మరించు కున్నారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ..మోహన్ రంగా పేద ప్రజల కోసం ఆశాజ్యోతి అని..ఆయన జీవితం అంతా పేదల కోసం అంకితం చేశారని అన్నారు.అందుకే కుల మతాలకు అతీత ముగా అందరి మనసుల్లో వంగవీటి మోహన్ రంగా నిలిచిపోయారని కొనియాడారు.వంగవీటి మోహన్ రంగా కాపు జాతిలో పుట్టినా బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమములో మున్నూరు కాపు సంఘం నాయకులు..మండల అధ్యక్షుడు కొవ్వూరి నాగేశ్వరరావు,గౌరవ అధ్యక్షుడు ఆవుల న ర్స య్య,ఉపాధ్యక్షుడు గిద్దగిరి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి ఆది నర్సి ంహారావు,కోశాధికారి ముదిగొండ నాగే శ్వరరావు,ప్రచార కార్యదర్శి శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షుడు మారేపల్లి నరేంద్ర బాబు,మున్నూరు కాపు పెద్దలు వా రణాసి సీతారామయ్య,కంభంపాటి రంగారావు,నిమ్మల నరేంద్ర,ముదిగొండ పుల్లయ్య,యూత్ సభ్యులు నిమ్మల నాగేశ్వరరావు,ఆది రవితేజ,ముదిగొండ రామారావు,తదితరులు పాల్గొన్నారు.



## రోశయ్య జీవితం.....యువతకు ఆదర్శం

### ఎంపీడీవో పద్మ,ఎంపీఓ రవీంద్ర ప్రసాద్

కారేపల్లి,జులై5 ప్రభాతవార్త
క్రమశిక్షణకు మారుపేరుగా ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించిన నేత మాజీ సీఎం కొనిజేటి రోశయ్య అని ఎంపీడీవో పద్మ,ఎంపీఓ మండల రవీంద్ర ప్రసాద్ లు కొనియాడారు.శనివారం రోశయ్య జయంతిని పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో,ఎంపీఓలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేటి యువత రోశయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని,అన్ని వర్గాల నాయకులకు ఆదరాభిమానాలు చొరగున్న గొప్ప నేత అని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే దక్కుతుందని అన్నారు.ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసి అరుదైన గౌరవం కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రమేష్,ఏపీఓ కోటేశ్వరరావు,కంప్యూటర్ ఆపరేటర్లు సురేందర్, ప్రశాంత్,కృష్ణ,జూనియర్ అసిస్టెంట్ నాగార్జున, అరుణఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా జీవితంలో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు

### వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్...

వైరా టౌన్ జులై 4 (ప్రభాతవార్త)
ప్రజా జీవితంలో విజయవంతంగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చారవాణి ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రజా సేవ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న అంకితభావం, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన కొనసాగిస్తున్న పాలన మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. జడ్పీటీసీగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ఆయన పట్టుదల, ప్రజల పట్ల నిబద్ధత, నిరంతర కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి పదవిని ప్రజా సేవకు వేదికగా మలుచుకుంటూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎదిగారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమం అనే ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు



సాగుతోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, ఆదివాసీలు, గిరిజనులు, బలహీన వర్గాల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నాయని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ, సంక్షేమం-అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నాయకత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజా సేవలో రెండు దశాబ్దాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా జీవితంలో మరెన్నో విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆకాంక్షించారు.

## ఏన్కూరు ఎస్.బీ.ఐ.బ్యాంకు మేనేజర్ బాదావత్తు జగన్‌కు సన్మానము..వీడ్కోలు.

### శాలువాలతో సన్మానించిన ప్రజాప్రతినిధులు..మండల ప్రజలు

ఏన్కూరు,జూలై 4, ప్రభాత వార్త :
మండల కేంద్రమైన ఏనుకూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బీ.ఐ)బ్రాంచ్ మేనేజర్ బాదావత్తు జగన్..వ రంగల్ హెడ్ ఆఫీస్ కు బదిలీపై రిలీవ్ అవుతున్న సందర్భంగా ఆయనకు మండల ప్రజలు..ప్రజా ప్రతినిధులు..అ భిమానులు జగన్ కు శాలువాలు కప్పి..పూలమాలలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు..స్థానిక నాయకులు మాట్లాడుతూ.. బ్యాంకు మేనేజర్ బాదావత్తు జగన్ తన పదవీ కాలంలో ఏన్కూరు మండల ప్రజలకు..రైతులకు..చిన్న వ్యాపారుల కు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.రైతులకు చేదోడుగా బ్యాంకుకు వచ్చే సామాన్య ప్రజలతో జగన్ ఎంతో మర్యాదగా ప్రవర్తిస్తూ..ఆప్యాయతగా పలకరిస్తూ..పంట రుణాల మంజూరులో రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చేశారని అన్నారు.అదే విధంగా కస్టమర్ ఫ్రెండ్లీ సర్వీస్..ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సేవలను..బ్యాంకింగ్ లావాదేవీలను ప్రజలకు వేగంగా అందేలా చేయడంలో జగన్ చూపిన చొరవ అభినందనీయమ న్నారు.జగన్ కేవలం ఒక బ్యాంక్ అధికారే కాదు..ఏన్కూరు మండల ప్రజల గుండెల్లో మంచి మనిషిగా స్థానం సం పాదించుకున్నారని ఆయన ఎక్కడికి వెళ్లినా ఇదే రకమైన ప్రజాదరణ పొందాలి అని స్థానికులు భావోద్వేగానికి లో నయ్యారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## రోశయ్య సేవలు చిరస్మరణయం

### సింగరేణి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ)

కారేపల్లి,జులై5 ప్రభాతవార్త
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సేవలు చిరస్మరణీయమని సింగరేణి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ)



అన్నారు.రోశయ్య జయంతి సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రజా సంక్షేమం,ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శక పరిపాలనకు ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. నిజాయితీ,నిబద్ధతతో జీవితాంతం సేవ చేసిన మహానేతగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యమ్మ, కార్యదర్శి నెహ్రూ,వార్డు మెంబర్లు,మేకల కుమార్,రావుల రాజశేఖర్, విజయ్,ఆదేర్ల.అంజయ్య,ఎస్.కె సర్దార్, రాధా,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన కామేపల్లి సర్పంచ్

### ఆవరణంలో నిల్వ నీరు పరిశీలన వేగవంతంగా తొలగింపుకు చర్యలు

### మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్

కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:
కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను సర్పంచ్అజ్మీర బుల్లి హరి నాయక్ శనివారం సందర్శించారు.గత రెండు మూడు రోజులు గా కురుస్తున్న వర్షాలకు



ఆవరణంలో నిల్వ ఉన్న నీటిని ఈ సందర్భంగా పరిశీ లించారు.నిల్వ నీటిని తొలగించి మట్టి పోసి ఆవరణమును చదును చేయడంతో పాటు పారిశుధ్య పనుల నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.పాఠశాలలను, వంటశాలలను, మూత్రశాలలను పరిశుభ్రంగా ఉంచేందుకు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పిం చేందుకు కూడా చర్యలు తీసుకోవడం జ రుగుతుందన్నారు.అదే విధంగా గ్రామంలో రహదారులకు ఇరువైపులా ఉన్న సైడ్ కాలువలలో నిల్వ నీటిని తొలగించేందుకు, వాటిని పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యము, ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ రంగం, విద్య, ఆరోగ్య అం శాలపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలి పారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోద, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య, మాజీ వైస్ ఎంపీ పీ అజ్మీర విజయలక్ష్మి రాజు నాయక్, జల్లి రాములు, రామ్ చందర్, పంచాయతీ సిబ్బంది శీలపాక శేషయ్య, అజ్మీర రమేష్, కన్నెబోయిన హనుమంతరావు, అజ్మీర భక్తీయా, పెరుగు శ్రీను పాల్గొన్నారు.



## సర్ ప్రక్రియ ఎంతో కీలకం నిర్లక్ష్యం చేస్తే ఓటు హక్కు కోల్పోతాం

- డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- పాత పాల్వంచ సర్ దరఖాస్తులను బి.ఎల్.ఓ లకు అందజేసిన కొత్వాల

పాల్వంచ, జూలై 4 ప్రభాతవార్త:

ప్రభుత్వం చేపడుతున్న సర్ ప్రక్రియ ఎంతో కీలకమైనదని దానిని నిర్లక్ష్యం చేస్తే ఓటు హక్కును కోల్పోతామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా శనివారం పాత పాల్వంచ లోని 46వ డివిజన్ లో 77, 78 పోలింగ్ కేంద్రాల ఎన్నికల ప్రక్రియను కొత్వాల తో పాటు ఆయన సతీమణి కొత్తగూడెం కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు సమీక్షించారు. తమ ఓట్ల దరఖాస్తులను కొత్వాల దంపతులు బి.ఎల్.ఓ. లకు అందజేశారు.



ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దరఖాస్తులో వున్న అన్ని వివరాలను తప్పులు లేకుండా సరిచూసుకోవాలన్నారు. బి.ఎల్.ఓ లు ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. బి.ఎల్.ఓ లు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొత్వాల అన్నారు. కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, బి.ఎల్.ఓ లు చందర్రావ్, వరుణ్, వార్డు ఆఫీసర్ దామర్ల నరేష్, గ్రామస్తులు శిరశెట్టి కాంతారావు, సయ్యద్ యాకుబ్, షేక్ ఖాజామియా, సయ్యద్ కరీం, షేక్ కరీముల్లా, కాపర్తి వెంకటాచారి, యాటా నాని బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎడవల్లి కృష్ణ జన్మదిన వేడుకలు

పాల్వంచ టౌన్, జూలై 4 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మున్సిపాలిటీ ఎడవల్లి కృష్ణ నివాసంలో ఏలూరి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఎడవల్లి కృష్ణ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లో రాజేష్ మాట్లాడుతూ... మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈకార్యక్రమంలో వెలిశాల రమేష్, మొద్దు శ్రీను, సూర్య, సాయి కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కొమరయ్య ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

పెనుబల్లి, జూలై 04, ప్రభాతవార్త:

కొమరయ్య ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య 80 వ వర్ధంతి శనివారం వి ఎం బంజర్ లోని చలమాల సూర్యనారాయణ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా చలమాల మాట్లాడుతూ దున్నేవానికి భూమి కావాలని భూస్వాములపై తిరుగుబాటు చేసిన దొడ్డి కొమరయ్యను నాటి భూస్వాములు రజాకార్లు దాడి చేసి హత్య చేశారన్నారు. తెలంగాణలో జమీందారులు జాగీర్దారుల చేతుల్లో వేలాది ఎకరాల భూములు ఉన్నాయని దొడ్డి కొమరయ్య తిరుగుబాటుతో ఆయన మరణాన్ని ఆయన మరణం అనంతరం ఉవ్వెత్తున తెలంగాణ సాయుధ పోరాటం సాగి అనేకమంది భూస్వాముల చేతుల్లో ఉన్న భూమిని కమ్యూనిస్టులు స్వాధీనం చేసుకొని పేదలకు భూములు పంచారన్నారు. దొడ్డి కొమరయ్య ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చిట్టి మొదలు కృష్ణయ్య, మిట్టపల్లి నాగమణి, మిద్దెస్వామి, ఖండే సత్యం, తడిక మల్ల చిరంజీవి, మేకల బాజీ, రవీంద్ర పాల్గొన్నారు.



## షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

కల్లూరు, జూలై 04, ప్రభాతవార్త: కల్లూరు పట్టణంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహాన్ని శనివారం కల్లూరు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్, మరుగుదొడ్లు, భోజన నాణ్యత తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని, అవసరమైన సౌకర్యాల కల్పనకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతుల కల్పనకు మున్సిపాలిటీ తరపున అవసరమైన సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ పరిశీలనలో వార్డెన్ రామకృష్ణ, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు...



## మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్‌లు అందజేత

కల్లూరు, జులై 04, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 93 వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో శనివారం ఉదయం సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ లు ఒక్కొక్కరికి రు. 5000/ ల చొప్పున అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యార్థిని, విద్యార్థులకు ఇచ్చిన దాంట్లో భాగంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు ఆధ్వర్యంలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ మెరిట్ సాధించిన 6 గురు విద్యార్థిని, విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ అందజేసినట్లుగా పసుమర్తి చంద్రరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మోడల్ మార్కెట్... వ్యాపారుల పాలిట "నష్టాల మార్కెట్"

- కొనుగోలుదారుల కోసం ఎదురు చూపులు... అమ్ముడుపోక కూరగాయల పారబోత
- ఉపాధి కోల్పోతున్న మహిళా వ్యాపారులు..
- పాత మార్కెట్‌కే అవకాశం ఇవ్వాలని వేడుకోలు
- కొద్దిమందికే లాభం.. ఎక్కువ మంది వ్యాపారుల కష్టాలు రెట్టింపు
- ఎమ్మెల్యే, చైర్‌పర్సన్‌కు మొర..
- కమిషనర్ పరిశీలనతో మళ్లీ చర్చకు వచ్చిన సమస్య

ఇల్లందు, జూలై 4, ప్రభాతవార్త:

ప్రజలకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మోడల్ కూరగాయల మార్కెట్ ప్రస్తుతం చిన్న, మధ్య తరహా వ్యాపారుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందనే ఆవేదన వ్యక్తమవుతోంది. మార్కెట్‌లో కొనుగోలుదారుల రాక ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రతిరోజూ తెచ్చిన కూరగాయలు, ఆకుకూరలు అమ్ముడుపోక పాడైపోతున్నాయని వ్యాపారులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ముఖ్యంగా రోజువారీ ఆదాయంపైనే కుటుంబాలను నెట్టుకొస్తున్న మహిళా వ్యాపారులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయామని వాపోతున్నారు.

### - అమ్మకాలు లేక.. అప్పుల ఊబిలో వ్యాపారులు..

ప్రతి ఉదయం అప్పులు చేసి రైతుల వద్ద నుంచి కూరగాయలు కొనుగోలు చేసి మార్కెట్‌కు తీసుకొస్తున్నా, సాయంత్రానికి అమ్మకాలు లేక అదే సరుకు చెత్తకుప్పల్లో వేయాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టుబడి తిరిగి రాకపోవడంతో కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని పలువురు మహిళా వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు రుణభారం, మరోవైపు నష్టాలతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని చెబుతున్నారు.

### - పాత మార్కెట్‌ను వదిలేసి... జీవనోపాధి కోల్పోయాం..

దశాబ్దాలుగా ప్రజలకు అలవాటు అయిన పాత కూరగాయల మార్కెట్‌లోనే తమ జీవనం సాగేదని వ్యాపారులు గుర్తు చేస్తున్నారు. ఒక్కసారిగా అందరినీ కొత్త మార్కెట్‌కు తరలించడంతో పాత వినియోగదారులు దూరమయ్యారని, దీంతో వ్యాపారం పూర్తిగా దెబ్బతిందని అంటున్నారు. కొత్త మార్కెట్ ప్రజలకు పూర్తిగా అలవాటు పడే వరకు పాత మార్కెట్‌లో కూడా వ్యాపారం చేసేందుకు అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### - కొందరికే కలిసొచ్చిన మార్పు... మిగతావారికి నష్టాలే..

కొత్త మార్కెట్‌లో కొద్దిమంది వ్యాపారులకు మాత్రమే కొనుగోలుదారులు వస్తుండగా, అధిక శాతం వ్యాపారులు మాత్రం అమ్మకాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యాపారులు పేర్కొంటున్నారు. మార్కెట్‌లో అన్ని దుకాణాలకు సమానంగా వ్యాపారం జరగకపోవడంతో ఆదాయంలో తీవ్ర అసమానతలు ఏర్పడ్డాయని వారు చెబుతున్నారు.

### - ప్రజాప్రతినిధులకు మొర... న్యాయం చేయాలని విజ్ఞప్తి..

తమ సమస్యలను ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లామని వ్యాపారులు తెలిపారు. జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, వ్యాపారులు నష్టపోకుండా తగిన నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



### - మార్కెట్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్..

వ్యాపారుల ఫిర్యాదుల నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ మార్కెట్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల రాక పెరిగేలా, వ్యాపారులకు ఇబ్బందులు తగ్గేలా అవసరమైన చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వ్యాపారులు తెలిపారు.

### - వ్యాపారుల గోడు వినేది ఎవరు?..

మోడల్ మార్కెట్ లక్ష్యం ప్రజలకు సౌకర్యాలు కల్పించడమే అయినా, అదే సమయంలో చిన్న వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకూడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల సౌకర్యాలతో పాటు వ్యాపారుల ఉపాధిని కూడా దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే కార్యాచరణ రూపొందించాలని కోరుతున్నారు. వ్యాపారుల కష్టాలను గుర్తించి